ఆంధ్రపత్రిక

317236

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 35 No 225 THURSDAY 18th NOVEMBER 1948 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

కాశ్మీర్‌లో భారత సేనల విజృంభణ

శత్రువు కీలకస్థానం ఆక్రమణ

పదాతిదళాలకు వైమానికబల తోడ్పాటు



కాశ్మీర్ రంగంలో భారతీయవైద్యులు సైనికులకేగాక పౌరులకూ చికిత్స చేయవలసివస్తూ ఉంటుంది. గురెజ్‌కు ఉత్తరముగ ఒక గ్రామంలో ఒక బాలికకు చికిత్సచేస్తున్న దృశ్యం

న్యూఢిల్లీ, నవంబరు 16: కాశ్మీర్‌లో భారత సైన్య పురోగామి దళములు, జో జిల్లా కనుమకు 22 మైళ్ళ దూరములో శత్రువులకు బలీయరక్షణ స్థావరముగ నున్న 'డ్రాస్' అనే ప్రదేశమును నిన్న ఆక్రమించుకొనినవని భారత ప్రభుత్వ రక్షణ శాఖా కార్యాలయము నేటి రాత్రి ప్రకటించెను.

శతఘ్ని దళములు, రాయల్ ఇండియన్ యుద్ధ విమానములు తోడుగా, భారతసైన్యములు శత్రువుపై దండయాత్ర ప్రారంభించి జోజిల్లా చుట్టుప్రక్కల శత్రువు ఏర్పాటుచేసుకొనిఉన్న బలీయరక్షణ స్థావరములను ఛేదించుకొనిపోయి నవంబర్ 1 వ తేదీన నుమ్రి మైదానమును శత్రు నిశ్శేష మొనర్చినవి. జోజిల్లా కనుమ శ్రీనగర్‌కు యీశాన్యముగా 64 మైళ్ళ దూరములో నున్నది. ఇది కాశ్మీర్ లోయకు ముఖద్వారము. జోజిల్లాకు ఉత్తరమున, ఈశాన్యమున వాయువ్యమున, హిమావృతమైన పర్వత శ్రేణులపై, శత్రువు నెలకొల్పుకొని ఉన్న బలమైన రక్షణలను భారత సైన్యములు సమూలముగా ధ్వంసముచేసి, పాతుకొని ఉన్న రక్షణస్థానములనుంచి శత్రువులను పారద్రోలినవి.

నవంబర్ 2 వ తేదీన, మన సైన్యములు, ముకదుకు చొచ్చుకొనిపోయి, జోజిల్లాకు ఈశాన్యంగా కొద్దిమైళ్ల దూరంలో, మచోయ్‌వద్ద స్థావరము లేర్పాటుచేసుకొనెను. మొదటి దెబ్బలోనే, దుండిగీళ్లు పారిపోవడంచేత, భారతసైన్యములు, ఉత్తరంగా మరికొంత ముందుకుపోయి, నవంబర్ 4 వ తేదీ కల్లా మటయాన్‌వద్ద స్థావరము లేర్పాటుచేసుకొనినవి. మటయాన్ జోజిల్లాకు ఈశాన్యంగా 8 మైళ్లదూరంలో నున్నది. డ్రాస్‌పైపు పురోగమించిన భారతసైన్యములు భీషణ శత్రు ప్రతిఘటనను ఎదుర్కొనవలసివచ్చెను. మటయాన్‌కు ఉత్తరంగా 4 మైళ్లదూరంలోవున్న పిండ్రాస్‌నుంచే ఎక్కువగా శత్రు ప్రతిఘటన వచ్చెను. మూడంగుళముల మోర్టార్ బాంబులను, మర తుపాకులను ప్రయోగించుచూ శత్రువు మనసేనలను తీవ్రముగా ప్రతిఘటించెను. ఈ తీవ్ర శత్రుప్రతిఘటనను అధిగమించి, భారతసైన్యములు, నిన్న డ్రాస్‌ను ఆక్రమించుకొనినవి: ఈ దండ

(8-వ పేజీ చూడుడు)

దక్షిణ ఇండియా సంస్థానాల భవిష్యత్తు

త్రివేంద్రం, నవంబర్ 16: భవిష్యద్భారత రాజ్యాంగ వ్యవస్థలో దక్షిణ ఇండియాలో ప్రధాన సంస్థానాలైన మైసూరు, తిరువాన్కూర్, కొచ్చిన్‌ల స్థితిగతులను చర్చించుటకై, ఈ మూడు సంస్థానాలకు చెందిన రాజ్యాంగ పరిషత్సభ్యులు త్వరలో సమావేశం కానున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కీలకనగరంవద్ద చెల్లాచెదరైన కమ్యూనిస్టుల పలాయనం

చైనా ప్రభుత్వసేనల తీవ్ర విజృంభణ

రాజధానిని ఖాళీచేసే ఆలోచనే లేదని ప్రభుత్వోద్యోగి ప్రకటన

నాంకింగ్, నవంబరు 17: చైనా రాజధాని నాంకింగ్‌కు 200 మైళ్ళ దూరమునవున్న సుచోవద్దవిమాన బలముల సహాయముతో ప్రభుత్వ సేనలు పెద్ద ఎదురుముట్టడి ప్రారంభించి కమ్యూనిస్టులను వెంటబడి తరిమివేయుచున్నవని చైనా అధికారవర్గములు తెలుపుచున్నవి.

నాంకింగ్‌కు 160 మైళ్లు ఉత్తరముగనున్న సుసీన్ పట్టణమును జనరల్ చెన్-యి అధ్వర్యమున కమ్యూనిస్టుదళములు వశపరచుకున్నట్లు లోగడ వచ్చినవార్త నిరాధారమైనదని, పాంటంగ్-కియాంగ్సు రైలు మార్గమునకు అడ్డముగ కమ్యూనిస్టులు పలాయనము చిత్తగించుచున్నారనీకూడ ఇదే వార్తలు తెలుపుచున్నవి.

సుచో ముట్టడి ప్రారంభించిన కమ్యూనిస్టులు అనగరమును పట్టుకొనినట్లే ప్రకటించుకొనిరి. షాంఘైలోని అమెరికన్ రాయబార కార్యాలయము కమ్యూనిస్టు రేడియో ప్రకటనవిని, ఈవార్తను ప్రచారము చేసినది. సుచో ప్రాంతమునుండి కమ్యూనిస్టుసేనలు చెల్లాచెదరై తిరోగమనము సాగించుచున్నట్లు చైనా ప్రభుత్వ వార్తలు నేడు తెలుపుచున్నవి.

సుచోకు తూర్పుగా 98 లక్షలమంది కమ్యూనిస్టు సైనికులకు ప్రమాదములుసంభవించినవనీ, జాంబ్యాన్, పియాచీ ప్రాంతములలో మరొక 8 వేలమంది కమ్యూనిస్టులు ఖైదీలుగ చిక్కిరనీ చైనాప్రభుత్వ రక్షణశాఖ ప్రకటించుచున్నది. చైనా విమానబలముల విజృంభణే ఈ విజయమునకు హేతువట.

జాంబ్యాన్‌వద్ద కమ్యూనిస్టు కత్తెర వ్యూహములో చిక్కుబడిన ప్రభుత్వసేనల సహాయార్థము జనరల్ చిచింగ్-చ్యూవ్ అధ్వర్యమున అదనపుసేనలు పంపబడినవి. వెన్‌షా ప్రాంతమంతా ఇప్పుడు ప్రభుత్వ సేనల అదుపులో వున్నదని అధికార ప్రకటన.

నాంకింగ్‌నుండి ఖాళీచేయు ఆలోచన ప్రభుత్వమునకు లేదని ప్రభుత్వ ప్రచారశాఖాధిపతి డా॥ హోలింగ్టన్ టాంగ్ ప్రకటించుచున్నాడు.

చైనాపరిస్థితిపై అమెరికాలోని బ్రిటిష్‌రాయబారి చర్చ

వాషింగ్టన్, నవంబరు 16: ఇచ్చట బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ అమెరికా తాత్కాలిక విదేశాంగమంత్రి రాబర్ట్ లోవెట్‌తో చైనాపరిస్థితిపై చర్చ జరిపెను.

తొలివార్తలు

ప్రభుత్వసేనల కీలకరక్షణ స్థావరమైన హ్సూచౌనగరమునకు తూర్పుగా వున్న కమ్యూనిస్టుసేనలు నాన్‌కింగ్‌కు ఉత్తర దిశగా రెండువందల మైళ్ళ దూరమునకు వచ్చెనని చైనా అధికార కేంద్ర వార్తాసంస్థ ప్రకటించెను. హ్సూచౌ సమీపములో రణమగుచుండగా, నాన్‌కింగ్‌పై ముట్టడి జరుపుటకు కమ్యూనిస్టుసేనలు పన్నిన ప్రణాళిక పూర్తిగా భగ్నమైనదనికూడ యీ వార్తాసంస్థ ప్రకటించెను.

జనరల్ లియోపాచెంగ్ నాయకత్వమున 80 వేల కమ్యూనిస్టు సైన్యము, దక్షిణముగా పెంగ్‌పూపై పురోగమించుచూ, హోనాన్, అన్హ్వే రాష్ట్ర పరిహద్దుల సమీపముగా నున్న ఎంగ్ చెంగ్‌ను చేరుకొనినట్లు, తాజావార్తలనుబట్టి తెలియుచున్నది. హ్సూచౌవద్ద పెద్దపెట్టున పోరాటము సాగుచుండగా, చెన్‌యీ నాయకత్వమున కమ్యూనిస్టుసేనలు ప్రక్కవాటుగా బయలుదేరి, సుహ్సీన నగరమును ఆక్రమించుకొన్నవి. దాదాపు లక్ష ప్రభుత్వసైన్యము యిప్పుడు సుహ్సీనపైపుగా సాగిపోచున్నట్లు, అంత ర్యుద్ధగతిని అటో యిటో తేల్చివేయగల యుద్ధం అక్కడ జరుగగలదని నాన్‌కింగ్ మిలిటరీ వర్గములవారు తెలుపుచున్నారు. ప్రభుత్వసేనాని జనరల్ హాంగ్‌పాయిటావ్, కమ్యూనిస్టు చక్రబంధమును ఛేదించుకొని, హ్సూచౌకు తూర్పుగా విజయము చేపట్టినట్లు ప్రభుత్వం నేడు చెప్పుకొంటున్నది.

ఏమైనా లొంగుబాటుగాని, తిరోగమ

[4 పేజీ చూడుడు]

పాలస్తీనాలోని యూదు, అరబ్ పక్షాలకు భద్రతామండలి ఆదేశం

"యుద్ధవిరమణ పద్ధతికి స్వస్తిచెప్పి శాశ్వతపరిష్కారమునకు ప్రయత్నించాలి"

పారిస్, నవంబరు 16: పాలస్తీనాలోని ఉభయ పక్షాలు శాశ్వత పరిష్కారానికై తక్షణ సంప్రదింపులు ప్రారంభించవలెనని భద్రతామండలి ఈవేళ ఉత్తరువు చేసినది.

అనేక చిక్కులను కలిగిస్తున్న ప్రస్తుత యుద్ధవిరమణ పద్ధతికి స్వస్తిచెప్పి శాశ్వత పరిష్కారం చేయవలెనని కెనడా, బెల్జియం, ఫ్రాన్సులు ప్రతిపాదించిన తీర్మానమును భద్రతామండలి ఆమోదించినది. స్థిరమైన యుద్ధవిరమణ హద్దులను నిర్ణయించుట, ఉభయ పక్షాలు తమ సైన్యాలను ఉపసంహరించుకుని సంఖ్యలను తగ్గించుకొనుట,-అను పనులను ఈ తీర్మానం ప్రతిపాదించినది.

యూదులను ఒక ప్రత్యేక ప్రభుత్వంగా తాము పరిగణించరు కనుక వారితో సంప్రదింపులు జరుపబోమని ఈజిప్టు, సిరియా, లెబనాన్‌లు తెలియ జేసినవి. యూదులు విరమణను పాటించి తమ సైన్యాలను వెనుకటి స్థానాలకు ఉపసంహరించి నప్పుడే తామీ తీర్మానాన్ని ఆమోదించగలమని లెబనాన్ ప్రతినిధి తెలియజేసెను.

విభజనకు అరబ్ ప్రాతికూల్యత

సమితి రాజకీయ సంఘంలో జరిగిన చర్చలో పాలస్తీనా విభజనకు అంగీకరించటం కానీ, ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని గుర్తించటం కానీ, తాము చేయమని అరబ్ నాయకులు మళ్ళీ ఉద్ఘాటించిరి. పాలస్తీనా అరబ్ కార్యవర్గం, పాలస్తీనా అరబ్ ప్రభుత్వాల ప్రతినిధి అహమ్మద్ షుకేరి ఈవేళ రాజకీయ సంఘంలో మాట్లాడుతూ "అరబ్బులు పాలస్తీనా విభజనను సర్వశక్తులతోనూ ప్రతిఘటించెదరు. పాలస్తీనా ప్రజలలో అధిక సంఖ్యాకుల ఆశయానికి అనుగుణంగా ఉన్నప్పుడు ఐక్యరాజ్య సమితిలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయమును అరబ్బులు పాటించెదరు" అని స్పష్టపరచెను.

"బ్రిటన్ పాలస్తీనాలో ప్రవర్తించిన కపట వర్తనం వల్లనే అక్కడ యూదు ప్రభుత్వం నెలకొనటం సాధ్యమైనది. దానిని అరబ్బు లెన్నడూ గుర్తించరు. పాలస్తీనా మధ్యవర్తి బెర్నాడోట్ సూచించిన సంధి సూచనలను తోసివేసినా యూదు విదేశాంగమంత్రి షెర్టాక్ చేసిన ప్రసంగం నాజీలను స్ఫురణకు తెస్తున్నది. శాంతికై సంప్రదింపులు సాగిస్తామని అతడు అనటం కేవలం నాజీ రాజకీయనీతే. యూదులతో సంధిఅసంభవం. పాలస్తీనాలో అరబ్బులను అణిచివేసి, చివరకు తరిమివేయాలని యూదులు ప్రయత్నించటం వల్లనే పాలస్తీనా యుద్ధం ఆరంభమైనది. మేము ఒంటరిగా లేము ఆసియా ఖండంలోని కోట్లాది ముస్లిముల సహాయం మాకున్నది." అని షుకేరి అన్నాడు.

ఫ్రాన్సులో కమ్యూనిస్టుల విప్లవ సన్నాహాలు

రష్యానుండి ధనసహాయం: దేశాంగమంత్రి ఆరోపణలు

పారిస్, నవంబర్ 17: ఫ్రాన్సులో ఇటీవల జరిగిన సమ్మెలు విషయమై నిన్న రాత్రి ఫ్రెంచి శాసనసభలో చర్చలు జరిగెను. ఫ్రెంచి కమ్యూనిస్టులు విప్లవ సన్నాహములు చేయుచు విధ్వంసక చర్యల ద్వారా భీతి కలుగజేయు చున్నారని దేశాంగమంత్రి, మోష్ ప్రకటించెను.

నేటి ఉదయము "షడి" పత్రికలు మోష్ ఉపన్యాసమును కార్యరూపములో పెట్టవలెనని కోరనందున ఫ్రెంచి ప్రభుత్వమువారు నిరంకుశాధికారములను శాసనసభనుండి కోరనున్నారు. ఉత్పత్తి నిరోధక విధ్వంసక చర్యలు చేసినా, చేయించినా 5 సంవత్సరములవరకు జైలుశిక్ష విధించు శాసన మొకటి ప్రభుత్వము తలపెట్టుచున్నది.

ఫ్రెంచి కమ్యూనిస్టులకు రష్యాద్వారానూ, తూర్పు యూరపు రాజ్యాలవారు నిర్మించిన కొమిన్ఫారం కూటమిద్వారానూ లభించుచున్న సహాయమును గురించి మోష్ ఈ క్రింది ఆరోపణలు చేసెను:

"ఫ్రెంచి, బెల్జియను కమ్యూనిస్టులకు అవసరమైన ధనమును రష్యా ఒక ఫ్రెంచి బాంకుద్వారా అందించుచున్నది. ఇది ఫ్రెంచి బాంకే అయినను దీని మూలధనముగానున్న లక్ష వాటాలలోనూ 99,700 వాటాలకు సోవియటు స్టేటు బాంకు, రష్యను విదేశ వ్యాపార బాంకులు హక్కుదారులు. బాంకు అధ్యక్షుడు ఫ్రెంచి పౌరసత్వము పుచ్చుకొన్న రష్యావాడు బాంకు డైరెక్టర్లు ముగ్గురిలోనూ ఒకడు రష్యావాడు, ఒకడు ఫ్రెంచి వాడు, మరొకడు కమ్యూనిస్టు డెప్యూటీ (శాసనసభా సభ్యురాలి) భర్త. ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రికలు ఈ బాంకువద్ద 3 కోట్ల ఫ్రాంకులూ, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ వారు 680 లక్షల ఫ్రాంకులూ అప్పు పుచ్చుకొన్నారు. తూర్పు యూరపురాజ్యములనుంచి సొమ్ము ఈ బాంకుకు పంపకము చేయుబడుచున్నదని మాకు రుజువు కలదు."

"రాష్ట్రపునర్విభజన సమస్యను నిర్హేతుకముగ ఆలస్యం చేయకూడదు"

ఢిల్లీ ఆంధ్రుల సన్మానసభలో నూతన రాష్ట్రపతి డా॥ పట్టాభిగారి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 16: నబబైన పద్ధతిలో రాష్ట్రపునర్విభజన సమస్యను నిర్హేతుకముగ ఆలస్యముచేయుట కూడదని నూతన రాష్ట్రపతిడా॥పట్టాభిగారు నేటి సాయంత్రము ఢిల్లీ ఆంధ్రులుజరిపిన సన్మానసభలో ఉద్ఘాటించిరి. రాజ్యాంగ పరిషత్ సభ్యులు లాలా దేశబంధు గుప్తగారు ఈ సన్మానసభకు అధ్యక్షత వహించిరి. ఢిల్లీ ఆంధ్రులు నూతన రాష్ట్రపతి డా॥ పట్టాభిగారికి స్వాగతపత్రము సమర్పించిరి.

సి. పి. ప్రధాని పండిత రవిశంకరశుక్ల, శ్రీమతి అమ్ముస్వామినాథన్, శ్రీమతి రేణుకారే, బేగం అయిజాజ్ రసూల్, రెవరెండ్ నిలాల్ స్నేర్, ఫ్రాంక్ ఆంథొనీ, అనంతశయనం అయ్యంగారు, పండిట్ లక్ష్మీకాంత మైత్ర, ఆర్. కె. సిధ్వా, ఆచార్య ఎన్. జి. రంగా, స్వామీ రామానందతీర్థ మొదలైన వారు డా॥ పట్టాభిగారి దేశసేవను కొనియాడుచు నూతన రాష్ట్రపతిగా ఎన్నిక ఆయినందుకు అభినందించిరి.

డా॥ పట్టాభిగారు ప్రముఖ ఆంధ్రనాయకులేగాక, ఇప్పటికి 40 సంవత్సరముల నుంచి ప్రథమశ్రేణి రాజకీయ ప్రచారకులలో ఒకరై పనిచేయుచున్న అనుభవజ్ఞులనికూడ ప్రశంసించిరి. భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యను మొదటినుండి విరివిగ ప్రచారములోనికి తెచ్చి కృషిచేసినవారు డా॥ పట్టాభిగారేనని రంగాగారు చెప్పిరి.

గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు, రవాణాశాఖామంత్రి ఎన్. గోపాలస్వామి అయ్యంగారు సన్మాన సభకు శుభాశీస్సులను పంపిరి.

'సమితినుండి వైతొలగుతాము కాని నైరుతిఆఫ్రికా ధర్మకర్తృత్వఏర్పాటుకు సమ్మతింపమ'ని మలాన్ ప్రకటన

ప్రిటోరియా, నవంబరు 16: నైరుతి ఆఫ్రికా వ్యవహారములలో ఐక్యరాజ్య సమితిని జోక్యం కలిగించుకోనిచ్చేకంటే, ఐక్యరాజ్యసమితి నుంచి దక్షిణాఫ్రికా వైదొలగుటే ఉత్తమమని, తాము అభిప్రాయపడుచున్నట్లు, దక్షిణాఫ్రికా ప్రధాని, డా॥ మలాన్ నేడు ట్రాన్స్‌వాల్ నేషనిస్టు పార్టీ కాంగ్రెసు సమావేశంలో ప్రకటించెను.

కేవలం పార్టీ ప్రయోజనాన్నాశించి, జనరల్ స్మట్సు, విదేశాలకు విజ్ఞప్తులను పంపుతున్నాడని ప్రభుత్వమునకు, స్మట్సు యునైటెడ్ పార్టీ ప్రాతికూల్యము, దక్షిణ ఆఫ్రికా శ్రేయస్సుకు విరుద్ధమైనదని, ప్రతిపక్షం వారనుసరించే పద్ధతులు తుదకు వారికే చెరుపు కలిగించుననీ, డా॥ మలాన్ నిందించెను. ఇంగ్లీషు పత్రికలలో కొన్ని, సందర్భ శుద్ధిలేకుండా, దక్షిణాఫ్రికా శ్రేయస్సుకు హానికరంగా, విదేశములకు వార్తలు పంపుతున్నవని ఆరోపించెను.

ఏ ఫలితములు సంభవించినను పరే లెక్కపెట్టకుండా, దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో నైరుతి ఆఫ్రికా ప్రాతినిధ్యమునకు సంబంధించిన బిల్లు, పార్లమెంటులో ప్రతిపాదింపబడునని, నైరుతి ఆఫ్రికా చాలా ప్రమాద పరిస్థితులలో నైనదని, యీ ప్రమాదములను దక్షిణాఫ్రికా గుర్తించుట అవసరమని డా॥ మలాన్ అనెను.

ఏమైనాసరే నైరుతి ఆఫ్రికాను ఐక్యరాజ్యసమితి చేతుల్లో పడిపోనివ్వము.

తూర్పు బెంగాల్‌లో హిందూ అల్పసంఖ్యాకులకు ప్రమాదస్థితి

'కలకత్తాకు ప్రతిక్రియ' చేయవలెనని ఢాకా వీధుల్లో ముస్లిముల వినాదాలు

ఢాకా, నవంబర్ 15: మొహరం సందర్భమున కలకత్తాలో జరిగిన సంఘర్షణలకు 'ప్రతిక్రియ' కావలెననుచూ నేడిచ్చటి ముస్లిములు, అరచుచూ వీధుల యందు బహిరంగ ప్రదర్శనములు ప్రారంభించిరి. తూర్పు బెంగాలులోని హిందూ అల్పసంఖ్యాక వర్గము ప్రాణములరచేతనుంచుకొని గజగజలాడవలసి వచ్చినది. కడచినరాత్రి ముస్లిములు పెద్ద తండా గా, 'ప్రతిక్రియ' యని అరచుచూ నడివీధిని బయలుదేరిరి. సరాసరి ఈ తండా తూర్పుబెంగాల్ ప్రధాని నూరుల్ అమీన్ గారి ఇంటికి వెళ్లిరి. త్రోవపొడుగునను, కలకత్తాకు ప్రతిక్రియగా, తూర్పుబెంగాలు హిందువులపై పగసాధింపవలెనని కేకలు పెట్టజొచ్చిరి.

వివిధజిల్లాలలోనూ, తండాలు తండాలుగా బహిరంగసభలు యేర్పాటుచేయబడినవి.

ఢాకాలో పెద్దపెట్టున ముస్లిం సమావేశము జరుపుటకు యేర్పాటుచేయబడినది. కాని దానివలన కలుగు విషఫలితములను అంచనావేసుకొని ముస్లిం నాయకులు కొందరు ఆ ప్రయత్నములను విరమింపజేసిరి

సంఘర్షణలేమియూ జరుగకుండునట్లు చూచుటకు తూర్పుబెంగాలు ప్రభుత్వము ప్రయత్నములు చేయుచున్నట్లు ప్రకటింపబడుచున్నది.

తూర్పుబెంగాలు ప్రధానికి అస్వస్థతగానున్నది. సహనమును పూనవలెననీ, శాంతిభద్రతలకు భంగము కలిగింపవలదనీ, ఆయన ముస్లిములనే గట్టిగా మందలించుచున్నాడని తెలియుచున్నది.

అధికార ఫాయిదాలో భారత ప్రభుత్వమును ఈ విషయమున హెచ్చరించుచున్నామనీ, ఈ విషయము ఇంతవ

(3-వ పేజీ చూడుడు)

చిత్తూరు జిల్లా ఆహారపరిస్థితులు

జిల్లా కాంగ్రెసు కార్యవర్గ తీర్మానములు

చిత్తూరు, నవంబరు 12:

ఈ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము ఆర్. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను 7-వ తేదీన జరిగినప్పుడు ఈ దిగువ తీర్మానములు చేసిరి:

బి. జి. హార్నిమన్, కె. యఫ్. నరిమన్‌గార్ల మృతికి విషాదము తెలుపుచు, వార్ల కుటుంబములకు తమ సానుభూతి పంపుటకు తీర్మానించిరి.

చిత్తూరు జిల్లాలో వర్షములు బొత్తిగా లేనందున వరిపంటలే గాక మిగతా పంటలు కూడా దెబ్బతిన్నవి. రిలీఫ్‌షాపులలో ఇప్పుడు రెండు, నాలుగు ఔన్సులు, బియ్యం మాత్రం ఇచ్చి రాగులు సగ్గరాలు యివ్వనందున బియ్యం ధర శేరు 1 టికి రు 1-10-0 నుండి 1-14-0 వరకు పెరిగి సామాన్యప్రజలకు జీవనము జరిపించుట దుర్భరమగుచున్నది. యికముందు జిల్లాలో క్షామపరిస్థితులు యెక్కువగును. కాబట్టి గవర్నమెంటువారు యీ జిల్లాలో చాలినంత ఆహారధాన్యములు నిలవపెట్టుటే గాక కంట్రోల్ ధరలకు కూడా కొనుటకు శక్తిలేనటువంటి రైతులకు, కూలీలకు పనులు కల్పించుటకై క్షామనివారణ పనులు తగు కేంద్రములలో ప్రారంభించుటకు వెంటనే పూనుకొనవలెను. రైతులకు శిస్తురెమిషన్ కూడా ఇవ్వవలెను. మిశ్రమ కార్డుదారులకు ఇతరధాన్యములు లేనప్పుడు కూడా రెండు ఔన్సులు బియ్యంతో సరిపుచ్చడం చాలా లోపము కాబట్టి నాలుగు ఔన్సులు బియ్యం అయినను ఇచ్చే యేర్పాటు చేయవలెను. అని ప్రభుత్వమును కోరడమైనది.

దేశములో ప్రస్తుత ధాన్య క్షామము దృష్ట్యా పునః కంట్రోలు చేయుటకు తీర్మానించినందుకు గవర్నమెంటువారిని ప్రశంసించుచూ, వ్యక్తిరేషన్ శీఘ్రములో 12 ఔన్సులైనను చేయుటకు ప్రయత్నించవలెనని కోరడమైనది.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా యెన్నికైనందుకు, ఆనందాతిశయమును వెలిబుచ్చుచు డాక్టర్‌గారికి అభినందనములు తెల్పుట అయినది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భమున వారికి అభినందనములు తెలుపుతూ దేశసేవకై వారికి పూర్ణాయురారోగ్యములు దేవుడు ప్రసాదించవలెనని ఆశించడమైనది.

"జనగణమన" గీతము నే జాతీయగీతముగా నిర్ణయించవలెనని, ఒక తీర్మానము చేసిరి.

మద్యపాననిషేధ కార్యక్రమమును ఉత్సాహభక్తులతో నెరవేర్చుటలో ఉద్యోగులకు ప్రోత్సాహము కలిగించుటకు సిల్వర్ రోలింగు షీల్డు, సంవత్సరంలో బాగా పనిచేసిన సర్కిలుకు పోలీసు స్టేషను కాలములో ఇచ్చుటకు అధ్యక్షుడు రూ 300/-లు విరాళమివ్వ నంగీకరించినందుకు వారిని అభినందించడమైనది.

గవర్నమెంటువారు, నూలు, వస్త్రముల అమ్మకం విషయమున పాత లైసెన్సుదారుల కందరకున్ను, నూతనముగా కోరువారికిన్ని, నిరాటంకముగా లైసెన్సు ఇచ్చి వేయుట ఉత్తమమని సిఫార్సు చేయుడమైనది.

రాయలసీమ మహాజనసభ కార్యవర్గము

ఇటీవలఅనంతపురములో జరిగిన రాయలసీమమహాజనసభలో ఈక్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది:— అధ్యక్షుడు-ఎం. కె. వి. రెడ్డి, ఉపాధ్యక్షులు- కె. వి. వేమారెడ్డి, టి. జి. తిమ్మయ్యశెట్టి, ప్రధానకార్యదర్శి: వై. ఆదినారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శులు: సి. బాలిరెడ్డి, పి.సి. వెంకటరెడ్డి; కోశాధికారి: జి. రామిరెడ్డి గార్లు. సభ్యులు: కె. కోటిరెడ్డి, కె. ఓబులరెడ్డి, పి. తిమ్మారెడ్డి, పప్పూరి రామాచార్లు, ఎ. వెంకటస్వామి, ఎచ్. రామలింగారెడ్డి, ఆర్. రామిరెడ్డి, పి. లోకిరెడ్డి, కె.రంగారెడ్డి, యస్. వి. వెంకట్రాయనాయుడు, పి, రామచంద్రారెడ్డి, యం. సీతారామనాయుడు, డి. ఆశ్వత్థప్ప, ఎ. అంజనప్ప యస్. నరసింహారెడ్డి, కె. రామసుబ్బయ్య, డి. రామన్న, అబ్దుల్లాసాహెబ్ గార్లు.

రాయబారవర్గం

ఈదిగువవారు మహాజనసభ తరఫున రాయబారవర్గముగా ఎన్నికైయిరి.

శ్రీ ఎం. కె. వి. రెడ్డి, కె. ఓబులరెడ్డి కె. కోటిరెడ్డి, పప్పూరి రామాచారి, జి. వెంకటరెడ్డి, అనంతశయనం అయ్యంగార్, కె. వి. వేమారెడ్డి, యస్. వి. నాయుడు, ఎచ్. రామలింగారెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి గార్లు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ [illegible] బ్రాంచి వార్షికసభ 6 వ తేదీని కాకినాడలో డాక్టర్ [illegible] తిరుమలరావుగారి అధ్యక్షతను జరిగెను.

ఉపాధ్యాయుల హోదా హెచ్చుటకు ప్రభుత్వంకలిగించినవీల్లు, అవకాశాలు

ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయుల ఫెడరేషన్ విజ్ఞాపికకు విద్యామంత్రి సమాధానం

భీమవరం, నవంబరు 15: విద్యాశాఖ మంత్రి టి. ఎస్. అవినాశిలింగంచెట్టిగారు నిన్న నిచ్చట ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయుల ఫెడరేషన్‌వారు సమర్పించిన విజ్ఞాపికకు సమాధాన మిచ్చుచు, ఉపాధ్యాయుల హోదా హెచ్చుటకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను వివరించిరి.

ఫెడరేషన్‌వారి విజ్ఞాపికలో ప్రాథమిక, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల ఇబ్బందులు, ప్రయివేటు స్కూళ్ళ మేనేజిమెంట్లకును ఉపాధ్యాయులకున్నూ ఉండు కొన్ని హక్కు బాధ్యతలనుగురించి తెలుపుకొనిరి.

మంత్రిగారి ఉపన్యాసం

మంత్రిగారు ఉపన్యసించుచు మొదట, విద్యావిధాన పునర్నిర్మాణము దానిని నిర్వహించువారిపైనే ఎక్కువ ఆధారపడి వుండునని, ఇందుకు సమర్థులు, సంతుష్టులు అయిన ఉపాధ్యాయులు మొదలైనవారుండుట అగత్యమని ప్రభుత్వము భావించినదని, ఈ ఉద్దేశముతోనే ఉపాధ్యాయుల హోదా హెచ్చించుటకు తాను చేయగలిగినది చేయుచున్నదనిరి.

ప్రభుత్వము చేసినదేమిటో వివరించుచు మంత్రిగా రిట్లనిరి: ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సెకండరీ, కాలేజియేట్ గ్రేడులకు అర్హత సంపాయించుటకు ప్రయివేటుగా పరీక్షలకు కూర్చొనెడి వీలు, అవకాశము కలిగించితిమి. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కరువుభత్యము ఇచ్చు బాధ్యతను ప్రభుత్వము వహించినది. ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యములో ఇటీవల జరిగిన హెచ్చింపు వీరికి కూడ వర్తించునట్లు చేయబడెను. ప్రభుత్వేతర సర్వీసులలోవున్న ఉపాధ్యాయులకు ఎక్కువ అవకాశములు కలిగించు ఉద్దేశములో జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ స్థానములలో నాటికి సల్ఫశేయింటికి, స్థానికసంస్థల, గ్రాంటుపొందెడి పాఠశాలలలో పనిచేసే సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులను నియమించుటకు నిశ్చయించబడెను.

సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల విషయమున, వారికి స్థానికసంస్థ లిచ్చెడి తీరున జీతము లివ్వవలెనని ప్రభుత్వము, గ్రాంటు పొందెడి పాఠశాలల యజమానులను ఒత్తిడిచేసినది. ఈ విధముగ చేయుటకు వారికి సహాయపడు నిమిత్తము మామూలుగ సగపాళముగ ఇచ్చెడి గ్రాంటును మూడింట రెండువంతులు హెచ్చించినది. ఈ పాఠశాలలలో పనిచేసెడి ఉపాధ్యాయులు చాలకాలముగ తమకు మేనేజిమెంట్లకు ఉండే 'అగ్రిమెంట్లు' నమూనాలు మార్చవలెనని, తమకు ఉద్యోగస్థిరత్వము, మేనేజిమెంట్ల ఉత్తరువులపై అప్పీలు చేసికొనేహక్కు కలిగేటట్లు చేయవలెనని కోరుచుండిరి. ప్రభుత్వమీ విషయమును రాష్ట్ర విద్యా సలహాసంఘముతో సంప్రతించి, అగ్రిమెంటునమూనాలను, వలసినవిధముగ మార్చి వేసినది. హైస్కూలు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారులుగ నియమింపబడుటకు వీలు కలిగించబడినది. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు పొందెడి తీరుననే అన్నిరకముల మేనేజిమెంట్లలోని సెకండరీస్కూళ్ళ ఉపాధ్యాయులు కరువు భత్యము పొందునట్లు చేయబడినది. ఈ సందర్భమున గ్రాంటుస్కూళ్లు భరించెడిదానిలో ప్రభుత్వము తనవంతు తాను ఇచ్చుచున్నది. గ్రాంటు పొందెడి కళాశాలలోని లెక్చరర్లను ప్రభుత్వ కళాశాలల ప్రధానాచార్యులుగ నియమించుటకుకూడ ప్రభుత్వము యోచించుచున్నది. వీటన్నిటిని బట్టి, ప్రస్తుత స్థితిగతులలోనే వీలయినంతవరకు ఉపాధ్యాయులహోదాను హెచ్చించుటయే ప్రభుత్వవిధానమని గ్రహించవలెను.

తర్వాత మంత్రిగారు ఉపాధ్యాయుల బాధ్యతలనుగురించి ఉపన్యసించుచు, వారి ప్రశ్నోత్తరవృద్ధి వారిమీదనే ఎక్కువ ఆధారపడి వుండునని, సమర్థత, యుక్తపక్షత, సేవాభావము వారిలో పెంపొందవలెనని హెచ్చరించిరి.

తరువాత ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. యస్. సుబ్రమణ్యంగారి అధ్యక్షతను మంత్రిగారు ఆంధ్రకళాశాలాచార్యుల సంఘము ఆరవ వార్షికోత్సవమును ప్రారంభించిరి. అతిథులకు శ్రీ [illegible] స్వాగతమిచ్చిరి. అనంతరము అధ్యక్షుడు ఉపన్యసించుచు ప్రస్తుతం దేశములో [illegible] ప్రశ్నను నిలబెట్టుకొనుటకు [illegible] అయినను [illegible] చేయు బాధ్యత ఉపాధ్యాయులదే అనియు చెప్పి, ఉపాధ్యాయులున్నూ—వారి సంఘాలున్నూ, ఎట్లా ప్రవర్తించవలెనో, అట్టి ప్రవర్తనకు పౌరులు- ఏవిధంగా సహకారం చూపవలెనో విపులంగా తెలియచెప్పిరి. అనంతరం ఈ పురంలో ఆడపిల్లలకు హైస్కూలు స్థాపించవలెనని శ్రీ పోడూరి జోగయ్యగారు ఒకవిజ్ఞాపిక మంత్రిగార్కి సమర్పించిరి. అట్టి స్కూలును ప్రభుత్వం స్థాపించుటకు సావకాశంలేదని, మున్సిపాలిటీ వారుకాని-ఇతరులుకాని అట్టిది స్థాపించే యెడల ప్రభుత్వం తన సహాయం చేయగలదని మంత్రిగారనిరి.

మంత్రిగారిచ్చటికి వచ్చుటకు ముందు పెంటపాడులోని ప్రాథమిక విద్యాలయం సందర్శించిరి. అచ్చట ఉపన్యసించుచు, శ్రీ॥ శ్రీ॥ వింజమూరి గోవిందాచార్యులుగారి గ్రామంవచ్చు భాగ్యం తమకు లభించినందుకు సంతోషం వెలిబుచ్చి పరిసరప్రాంతములవారు విద్యావ్యాప్తికి తోడ్పడుచున్నట్లు కనబడుటలేదని, ప్రభుత్వమునకు ప్రజల సహకారం యుండవలెనని హెచ్చరించిరి. శిక్షణ పొందుచున్న యుపాధ్యాయులను కొన్ని ప్రశ్నలువేసి ఇచ్చటపొందిన శిక్షణను ఆచరణలో పెట్టవలసిన ఆవశ్యకత తెల్పిరి.

కాకినాడ ఆగమనం

కాకినాడ, నవంబరు 15: విద్యాశాఖామంత్రి టి. అవినాశిలింగంచెట్టిగారు యీరోజు ఉదయం పి. ఆర్. కాలేజీలో ఉపాధ్యాయుల సమక్షమున తమ నూతన విద్యాప్రణాళిక గురించి విస్తరించి చెప్పిరి. జాతీయ జీవనముతో సమైక్యముచేయు విద్యావిధానావశ్యకత నిరూపించిరి. ఇంజనీరింగు కాలేజీ తణిఖీ చేసినపిమ్మట, కాకినాడ పురపాలక సంఘమువారి సన్మానము పొంది మునిసిపల్ గరల్సు హైస్కూలు నూతనభవన శంఖుస్థాపన జరిపిరి.

మచిలీపట్నం పురపాలక సంఘ సమావేశం

మచిలీపట్నం, నవంబర్ 10: ఈ పురపాలక సంఘంవారు చైర్మన్ అయ్యతరామయ్యగారి అధ్యక్షతను మొన్న సమావేశమై కౌన్సిల్ హాలులో కస్తూరిబా గాంధీ తైలచిత్రమును యేర్పాటుచేయుటకును, మునిసిపల్ పార్కులోని గాంధి విగ్రహమునకు ఎలక్ట్రిక్ దీపములతో వెల్తురునిచ్చుటకును, మునిసిపల్ రహదారి బంగళాకు టెలిఫోను కనెక్షన్ పొందుటకును అచ్చటనే బాటసారుల కొర్లై సౌకర్యమునకుగాను 2 షెడ్డుల నిర్మించుటకునూ తీర్మానించిరి. దరిమిలాను మునిసిపల్ పన్నుల అప్పీల్లు విచారణహక్కును కౌన్సిల్ నియోగించిన కమిటీకి సంక్రమింపచేయాలని చిన్నకోట రామలింగంగారు ప్రవేశపెట్టిన తీర్మానము ఆమోదింపబడెను.

శ్రీ మాకర్ల వెంకటస్వామి నాయుడుగారి మరణమునకు విచారమును దెల్పుచూ, తమ సంతాపమును వారి కుటుంబమువారికి తెలుపుటకును, వారి గౌరవార్థము నిన్నటి మీటింగు వాయిదావేయుటకును తీర్మానించి సభను వాయిదావేసిరి.

రైళ్లక్రింద మరణాలు

సూళ్లూరుపేట, నవంబరు 9: నిన్నను ఈ పూర్తిస్టేషనుకు పోలిరెడ్డిపాలెం స్టేషనుకు మధ్య, మన్నెముత్తేరి కాపురస్థుడు బూడూరు పొట్టియ్య అనే 20 ఏండ్ల వ్యక్తి బ్రిటిసుంట పాసింజరు కిందపడి మరణించెను. అతడు రైలుకట్ట మీద పోతూ, మూర్ఛవచ్చి పడిపోయినప్పుడు రైలువచ్చి వుండుటవల్ల ఈ మరణం సంభవించి వుండునని పంచాయితీదార్లు తీర్మానించిరి.

నిడుప్రోలు

నవంబరు 9: ఈ వూరి వాస్తవ్యుడు పాములపాటి శ్రీమయ్య అనే 40 ఏండ్ల ఆసామి నేడుదయం చెన్నపట్నంనుండి వచ్చే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కింద పడి మరణించెను. అతనికి చెవుడు ఉండుట మూలమున ఈ ప్రమాదము సంభవించెనని పంచాయితీదార్లు నిర్ణయించిరి.

మదనపల్లి, నవంబర్ 13: ఇటీవల ఈ ప్రాంతలో జరిగిన అనేక దొంగతనములకు, కారకుడనే అనుమానంపై [illegible] అను [illegible] పోలీసువారు అరెస్టుచేసి రిమాండులోవుంచిరి. అతని వద్ద [illegible] స్వాధీనం చేసుకొన్నట్లు తెలిసినది.

[illegible] జిల్లా కాంగ్రెసు సంఘమునకు [illegible] సభ్యులుగా ఎన్నుకొనిరి

ఇండొనీసియాలో కమ్యూనిస్టు తిరుగుబాటు

మాదియున్‌నుండి తమ సేనల ఉపసంహరించుకొనుటకు రిపబ్లికన్‌ప్రభుత్వ సన్నాహం

లండన్, నవంబర్ 16, నాటికాలం కిందట ఇండొనీసియా కమ్యూనిస్టులు విప్లవం లేవదీసిన మాదియున్ ప్రాంతంలోనే కమ్యూనిస్టులు తిరిగి కొత్త తిరుగుబాటును లేవదీసిరని డచ్చి అధికార ప్రకటనవలన తెలుస్తున్నదని వాల్వర్సుం రేడియో నేడు ప్రకటించినది. మాదియున్‌లోని రిపబ్లిక్ సైన్యాలు త్వరలోనే ఖాళీచేసి పోవచ్చునని ఆవార్త తెలియజేస్తున్నది. మాదియున్ రిపబ్లిక్ రాజధాని జోగ్జకర్తాకు ఈశాన్యంగా 100 మైళ్ల దూరాన ఉన్నది. మాదియున్‌కు ఈశాన్యంగా మాత్రం రిపబ్లిక్ సైన్యాలు కమ్యూనిస్టు దాడులను తిప్పికొట్ట కలిగినవి గాని మిగిలిన రంగాలలో మాత్రం వెనుకకు తగ్గినవి.

కమ్యూనిస్టుల సమీకరణ

బటేవియా, నవంబర్ 16: మాదియున్‌కు నైరృతి దిక్కుగా రిపబ్లికన్లతో పోరాడుతున్న తమ ప్రధాన సైన్యాలకు అండగా నిలవటానికై కమ్యూనిస్టు సేనలు వివిధ ప్రాంతాలనుండి అక్కడికి వెడుతున్నవని డచ్చి సైనిక వార్త ఒకటి తెలుపుతున్నది. మారియోన్ పట్టణం 2 నెలల కిందట కమ్యూనిస్టుల తిరుగుబాటు జరిగినప్పుడు వారి కేంద్రంగా ఉండేది. ఈ జిల్లానుంచి రిపబ్లికన్లు ఉపసంహరించనున్నారని తెలిసినందున స్థానిక ప్రజలలో 'భీతావహం' ప్రబలినది. ఇక్కడనుండి ఉత్తరానికి కూడా కమ్యూనిస్టులు విజృంభించకుండా నివారించటానికి రిపబ్లికన్లు తగిన సన్నాహాలను చేస్తున్నారు.

డచ్చి రిపబ్లికన్ సంప్రదింపులు

సమితి మధ్యవర్తి సంఘాన్ని తోసిరాజని తామే విడిగా రిపబ్లికన్లతో సంప్రదించే ఉద్దేశంతో డచ్చి ప్రభుత్వం హేగ్‌లో కొన్ని కొత్త ప్రతిపాదనలను తయారు చేస్తున్నది. ఈ సందర్భంలో తమ తుది ప్రతిపాదనలనే డచ్చి ప్రభుత్వం తయారు చేస్తున్నదనీ, ఈ సంప్రదింపులు స్వల్పకాలం మాత్రమే జరుగగలవనీ, డచ్చి వర్గాలు భావిస్తున్నారు.

డచ్చి విదేశాంగ మంత్రి డా॥ స్టికర్, రిపబ్లిక్ ప్రధాని హట్టాతో విడిగా ఒడంబడిక చేసుకున్న మాట యథార్థం కాదని వారు తెలియజేసిరి. హట్టాకూ, డచ్చి ప్రభుత్వ ప్రతినిధులకూ త్వరలోనే సంప్రదింపులు ప్రారంభం కాగలవని బటేవియాలోని విశ్వసనీయమైన డచ్చి వర్గాలు నేడు తెలియజేసినవి.

డచ్చి నౌకాబల దిగ్బంధం

డచ్చి వారి అధీనంలో నున్న సముద్ర తీర ప్రాంతాలనుండి వారిని తరిమి వేయుటకు రిపబ్లికన్లు చేసే ప్రయత్నాలన్నిటినీ డచ్చి నౌకాబలం ప్రతిఘటిస్తుందనీ, నౌకాయానంలో వారికెటువంటి అవకాశమూ కలుగకుండా చూస్తుందనీ, బటేవియాలోని డచ్చి నౌకాదళ ప్రచార శాఖ నేడు ప్రకటించినది. రిపబ్లికన్ ప్రభుత్వం తమ సైన్యాల కొరకు విదేశాలకు ఆయుధాలు పంపమని ఆర్డర్లు ఇచ్చినట్లు తమకు నిదర్శనాలు దొరికినవని ఈ సంస్థ ప్రకటించినది

తూర్పు బెంగాల్ హిందువుల స్థితి

(1-వ పేజీ తరువాయి)

పూర్వమే భారత ప్రభుత్వమునకు తెలియజేయబడినదని ఆయన ముస్లింలందరికీ తెలియజేయుచున్నారట.

తూర్పుబెంగాల్ కాంగ్రెస్ ఎసెంబ్లీ నాయకుడు వసంతకుమార్ దాస్ గారును, పాకిస్థాన్ నేషనల్ కాంగ్రెస్ కార్యదర్శి మనోరంజన్‌ధార్ గారునూ కలసి ఈ దిగువ విధముగా ఒక సంయుక్తప్రకటనను వెలువరించియున్నారు.

"మొహరం సందర్భమున శనివారమునాడు, కలకత్తాలో జరిగిన అసహ్యకరమైన సంఘటనలపట్ల తీవ్రమైన ఆందోళనను వెల్లడించుచున్నాము. అట్టి మతోన్మాద చర్యలను, తీవ్రముగా గర్హించుచున్నాము. అట్టి చిలిపిపనుల కుపక్రమించినవారు ఇచ్చట నున్న అల్పసంఖ్యాకులకు ఎంతో అపకారము చేసినవారగుచున్నారు. అనేకమైన భయంకర సమస్యల నెదుర్కొనుచూ ఇచ్చటనున్న మేమూ నిరంతర భయోత్పాతములలో బ్రతుకుచున్నాము. ఇట్టి స్థితియందు సర్వులకునూ క్షేమము కావలయునన్న బలవత్తరమైన శాంతిభద్రతలు నెలకొనవలసియున్నవి. ఆ సంఘటనలకు ప్రతిక్రియగా దేశమునందే భాగమునందునూ విషఫలితములు పెంపొందకుండ గలవని ఆశించుచున్నాము. ఇట్టి కృత్యములను మొదలుపెట్టువారు కేవలము మెదడు పోయిన మనుష్యులని చెప్పవలసియున్నది. ప్రపంచ శాంతికాముకుడైన మహాత్ముని దివ్య సందేశములను హృదయమునందుంచుకొని ప్రవర్తింపవలయునని దేశీయులందరునూ హెచ్చరించుచున్నాము."

కాశ్మీర్‌లో భారతసేనల విజృంభణ

1 వ పేజీ తరువాయి

యాత్రలో, రాయల్ ఇండియన్ యుద్ధ విమానములు, మన పదాతి దళములకు ఎక్కువ అండగా పనిచేయుచూ, జోజిల్లా లోయకు యిరు పార్శ్వములా, శత్రువు కందకములతో అమర్చుకొనివున్న శతఘ్ని స్థావరములను ఛిన్నాభిన్నంచేసినవి.

అద్భుత విజయము

జోజిల్లా మంచుగుట్టలకు అవలగా 22 మైళ్లదూరములోనున్న ద్రాస్‌ను, నిన్న భారతసైన్యములు ఆక్రమించుకొనుటతో, షుమారు 15 రోజులక్రితం శత్రురక్షణ శ్రేణులను ఛేదించుకొని ముందుకు సాగిపోవుటకు భారతసైన్యములు ప్రారంభించిన దండయాత్ర చరమస్థాయికి వచ్చినది. అంతేగాదు, యీ ప్రాంతమున యుద్ధములో యిప్పటికిమూడు నెలలుగా యేర్పడివున్న ప్రతిష్టంభన అంతమైపోయినది. భారతసైన్యము శీతాకాల దండయాత్ర ప్రారంభించినది" అని అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

ద్రాస్‌ను భారతసైన్యములు ఆక్రమించుకోగలుగుట చాలా అద్భుతమయిన విజయమని, రాయల్ ఇండియన్ యుద్ధ విమానముల తోడ్పాటుతో, భారతసేనలు, ద్రాస్‌కు అవలిశత్రు ఆక్రమిత ప్రాంతముపై లంఘించుటకు, ద్రాస్ ఉపయుక్తమయిన స్థావరమని, సైనికవర్గములవారు అనుకొనుచున్నారు. కాశ్మీరు లోయకు తూర్పున జోజిల్లా ముఖద్వారం. ఇక్కడ యిప్పటికి మూడు నెలలుగ శత్రుదాడులు జరుగుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. జోజిల్లాకు అవలగా చాలాదూరం శత్రుమూకలను పారద్రోలి ద్రాస్‌కు ఆక్రమించుకొనుటతో కాశ్మీరులోయ సుస్థిరమైనది. దట్టముగా పేరుకొన్న మంచులోనూ, బురదలోనూ, నడకసాగించి, శత్రువులకు గూడా విస్మయం కల్గించేటట్లు ఉత్తుంగగిరిశృంగములకెగ ప్రాకుచూ ఎడతెగకుండ అగ్ని గోళములను విరజిమ్ముతూ, 10 రోజులుగా పోరు సాగించు భారత సైన్యము ఈ అద్భుత విజయము సాధించ గలిగినవి.

శత్రునష్టం

ద్రాస్ యుద్ధంలో, శత్రువు యింతవరకు 97 మందిని కోల్పోయినట్లు అనేకమంది క్షతగాత్రులైనట్లు చాలామంది ఖైదీలుగా పట్టుబడినట్లు. యుద్ధరంగంనుంచి ఎ. పి. ఐ. విలేఖరి వ్రాయుచున్నాడు. 50 శత్రు మృత కళేబరములను మన సైన్యములు లెక్కించినవి. 3.7 హోవిట్జర్సు, 4.2" అంగుళముల మోర్టార్సు, ఆరు రైఫిల్సుతోపాటు, శత్రు సైనిక సామాగ్రి విశేషముగా మన సేనలకు పట్టుబడినది

దాదాపు 20 శత్రు ఫిరంగిస్థావరములు ధ్వంసమై పోయినవి. భారత సైన్యము విద్యుద్వేగంతో, శత్రుస్థావరములపై కురికి పిడుగుపాటువలె దెబ్బదీసి శత్రు మూకలను ఆశ్చర్యచకితం చేసినది. అడవి పొదనుంచి బయటకు వచ్చిన కుందేలును తరిమినట్లు, శత్రువును తరిమివేసితిమని, యుద్ధ రంగమున సేనల నడిపిన మన సేనాని ఒకడు తెలిపెను.

శత్రుపీక నులిమి చంపగలమని మాకు తెలుసు. అందుచేతనే, తగినట్లు జవాబు చెప్పితిమి.

లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప, లెఫ్టినెంట్ జనరల్ శ్రీ రంగేష్ గారలు, నిన్న మనసేనలు ఆక్రమించుకొన్న గుమ్రికి వెళ్లి, సైనికుల అభినందించెను. మద్రాసు ఆరోగ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు గూడా వీరివెంట వచ్చెను. ఇవ్వాళ, కాశ్మీర్ ఉపప్రధాని గులాం మహమ్మద్ బక్షి గుమ్రికి, మాచియూర్‌లను దర్శించి, షేక్ అబ్దుల్లా తరఫున సైన్యములను అభినందించి వారికి సిగరెట్లను పంచిపెట్టెను.

జపాన్‌లో కొత్తఎన్నికలు

టోక్యో, నవంబర్ 16: ప్రస్తుత జపాన్ పార్లమెంటు (డయెట్) త్వరలోనే రద్దు చేయబడి డిశంబర్ చివరలోగా ఎన్నికలు జరగగలవని ఇక్కడ రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. ప్రధాని షిగేరూ యొషీడా నిన్న ప్రజాప్రతినిధి సభలో సంఖ్యా బలం లేనందువల్ల, పార్లమెంటు రద్దు చేయవలసి ఉన్నదని చెప్పెను.

ఉక్కు పరిశ్రమను జాతీయం చేసేబిల్లు

విన్‌స్టన్ చర్చిల్ విమర్శ

లండన్, నవంబర్ 16: బ్రిటిష్ పార్లమెంటులో నేటిరాత్రి కన్సర్వేటివ్ పక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్, ఇనుము ఉక్కు పరిశ్రమలను జాతీయం చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును విమర్శిస్తూ, ప్రస్తుతకార్మిక ప్రభుత్వం కమ్యూనిస్టుల చేతులలో పరికరంగా తయారైనదనీ, ప్రభుత్వం తానుచేసే ప్రతిచర్య ద్వారాను కమ్యూనిజంకు మార్గం సుకరంచేసి పెడుతున్నదనీ నిందించెను.

"పరిశ్రమలను జాతీయం చేయుటం వలన కార్మికసమస్య తీరదు; పైపెచ్చు ఈ సమస్య తీవ్రతరం అయే అవకాశం ఉన్నది. అదీగాక, ప్రభుత్వం వుక్కు వ్యాపారాన్ని స్వత్తకు తీసుకోడంవలన, మనకూ విదేశాలకూ వ్యాపారరంగంలో లేనిపోని వైమనస్యాలు పొడచూపడానికి అవకాశం 'కలుగుతుంది." అని చర్చిల్ హెచ్చరించెను.

క్రిప్స్ జవాబు

బ్రిటిష్ కోశాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్సు చర్చికు సమాధానమిచ్చుచూ ఇలా అన్నాడు:

మన ఆర్థిక వ్యవస్థలో చిరకాలంగా పాదుకొనిపోయిన ప్రైవేటు పెట్టుబడిదారులనుకూడా పెల్లగించివేయగల సత్తా ప్రజాస్వామ్యానికి ఉన్నదని ఈ బిల్లువల్ల రుజువుకాగలదు. ప్రజాస్వామ్యం తన హక్కులను నిలబెట్టుకొనవలెను. ఇటువంటి పరిశ్రమలు, పెట్టుబడిదారుల ప్రాబల్యానికి పెట్టనికోటలు. ప్రభుత్వం వాటిని శాంతియుతంగా ప్రజాస్వామ్యసూత్రబద్ధంగా స్వాధీనంచేసుకోక పోయినట్లయితే, హింసాయుతమైన సాధనోపాయముల ద్వారా ప్రజలే వాటిని బలాత్కారంగా వశపరచుకోగలరు. ఇటువంటి అసంతృప్తికరమైన పరిణామాన్ని నివారించుటకు ప్రయత్నించుచున్నాము కాబట్టి మేము అనుసరించుచున్న ప్రజాస్వామ్య సూత్రబద్ధమైన సోషలిజమే కమ్యూనిజంకు అసలైన విరుగుడు." సర్ స్టాఫర్డు క్రిప్సు ఈ మాటలు అంటుండగా, సభ కార్మిక పక్షంవారి హర్షధ్వానాలతోనూ ప్రతికూల పక్షంవారి గందరగోళంతోనూ మారుమ్రోగిపోయింది. "మీ అల్లిబిల్లి విప్లవాలకు హడిలిపోయే వాళ్ళం కాము మేము." అని విన్‌స్టన్ చర్చిల్ కోపంతో అరిచాడని పక్కనున్నవారు చెప్పిరి. ఆ గందరగోళంలో ఎవరిమాటా సరిగావినిపించలేదు.

చెన్నపట్నంలో ముసురు

చెన్నపట్నం, నవంబరు 17: చెన్నపట్టణములో సోమవారం మధ్యాహ్నంనుంచి ముసురుపట్టి ఉదయం, సాయంకాలం వర్షం కురియుచున్నది సోమవారం ఉదయంనుంచి మబ్బులుకమ్మి ఎండ అరుదుగా మాత్రమే కనిపించింది నిన్న నేడు మధ్యమధ్య తెరపినున్నప్పటికీ వర్షం కొద్దిగానో అధికంగానో కురియుచునేయున్నది. నిన్న ఉదయం 8 గంటలనుంచి నేటిఉదయం 8 గంటలవరకు 1.47 అంగుళముల వర్షంపడినట్లు (అనగా దాదాపు 3 దుక్కులు) మీనంబాకం వాతావరణకార్యాలయంలో సూచించబడింది. నిన్న రాత్రిఅంతా మధ్యమధ్య కొంచెం తెరపితో వర్షం కురుస్తూనేయున్నది. నేడుదయంకూడా కురుస్తున్నది. నేడుదయం 8 గంటలనుంచి 11 గంటలవరకూ .19" వర్షం కురిసినట్లు మీనంబాకం వాతావరణ కార్యాలయంలో సూచించబడింది.

అతివృష్టి సూచన

చెన్నపట్నం, నవంబరు 17: నగరంలో, తమిళనాడులో, దక్షిణ కేరళలో ఇంకా 24 గంటలపాటు విపరీతమైన వర్షము కురియు సూచనలు కనబడుచున్నవని నేటి వాతావరణ ప్రకటన తెలుపుచున్నది. దక్షిణాంధ్రమండలములకు కూడ ఈ సూచన వర్తించగలదు.

హిం. ధ. బోర్డు కమిషనరు

శ్రీ పురాణపండ కామేశ్వరరావు ఎం. ఎ; ఎం. ఎల్., హిం ధర్మాదాయముల బోర్డు కమిషనరు యీ దిగువరీతి సంచారం చేయుదురు:—20 తేది తాడిపత్రి 21 గుత్తి, 22 గుంటకల్లు, 23 ఉరవకొండ, 24 పెన్న అహోబిలం, 25 బళ్లారి, 26, 27 హంపి, 28 హోస్పేట, 29 హోసూరు, 30 బళ్లారి, డిశంబరు 2 మదరాసు.

హత్యనేరస్థుని విడుదల

చెన్నపట్నం, నవంబరు 16: గత మే 13 వ తేదీని జార్జిటవును తాండవరాయ మొదలివీధిలో రాజారావు అను వతనిని కలహకారణముచేత ఆయన బంధువు గోపీనాథరావు హత్యగావించెనని మదరాసు హైకోర్టు సెషన్సులో జరిగిన కేసులో ముద్దాయి నిరపరాధియని జూరీ పొసగిన ఏకగ్రీవమగు తీర్పుతో న్యా॥ కే. సుబ్బారావుగారు ఏకీభవించి ముద్దాయిని వదిలివేసిరి.

రాజ్యాంగ పరిషత్తు

ముసాయిదాపై క్లాజువారీ చర్చ

టి. షాగారి సవరణల ఓటమి

న్యూఢిల్లీ, నవంబరు 17: ప్రస్తుతం ఇండియన్ యూనియన్‌లో చేరకుండా స్వతంత్రంగా ఉన్న ప్రదేశాలు క్రమేణా ఇండియాలో చేరవలెనని వాంఛించిన పక్షంలో రాజ్యాంగమును కదిలించకుండానేఅట్టిమార్పును జరిగించేనిమిత్తం, నేడు రాజ్యాంగపరిషత్తులో ప్రొ॥ కె. టి. షా గారు ఒక సవరణను ప్రతిపాదించెను.

"కాలం గడచినకొద్దీ ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న ప్రదేశాలు ఇండియాలోని విస్తార భాగ్యసంపదలను పాల్గొనే కోరికతో అందులో చేరవలెనని ఉత్సహించవచ్చును. ఏవిధమైన బలాత్కారం లేకుండా, ఆ ప్రదేశాలు తమంతట తామే ప్రేరేపించబడి వచ్చి ఇండియాలో చేరవలెనని కోరితే అందుకు రాజ్యాంగ నిబంధన అడ్డం రాకుండా ఇప్పుడే ఒక చిన్న సవరణ నిబంధనను ఆమోదించటం అవసరం" అని కె. టి. షా అన్నాడు. ఈ సవరణకు డా॥ అంబేద్కర్ అభ్యంతరము చూపెను. సవరణను ఓటింగుకు పెట్టగా వీగిపోయెను.

ప్రొ॥ షాను సమర్థించుచు మౌలానా హస్రత్ మోహానీ ఇట్లా అన్నాడు. "నేను సోవియట్ రాజ్యాంగమును మహాత్మాగాంధికి ఒకసారి చూపించితిని. ఆయన ఇండియా గ్రామసోవియట్లుగా నిర్మింపబడవలెనని అంగీకరించెను. కాంగ్రెసు సంకల్పితం గ్రామ సోవియట్ విధానంపైనే నిర్మింపబడినది."

"భారతవర్ష, భారత్, హిందుస్థాన్"

"ఇండియా" అన్న పేరును "భారతవర్ష" గానో, "భారత్" గానో "హిందుస్థాన్" గానో మార్చవలసినదని వచ్చిన సవరణలను ఇప్పుడు చర్చించుట తగదని పండిట్ గోవింద వల్లభపంత్ చేసిన సూచనను పరిషత్సభ్యులు ఆమోదించిరి.

దేశనామము రాజ్యాంగమందలి ప్రథమ నిబంధన. దీనిపై వచ్చిన సవరణలను చాల వాటిని ఉపాధ్యక్షుడు హెచ్. సి. ముఖర్జీ త్రోసివేసిన తరువాత, "భారతవర్ష" అనే సవరణను ప్రతిపాదించవలసినదని ఆయన లోకనాథ మిశ్రను కోరెను. ఆ సమయములో పండిట్ పంత్ లేచి ఈ నిబంధనపై చర్చలను వాయిదా వేయవలసినదనీ, ఈ విషయమై పరిషత్తులో ఏకీభావము లేనందున, కొంతకాల మాగినచో అట్టి ఏకీభావము కుదురవచ్చునని, ఆగినందువల్ల నష్టమేమీ లేదనీ అన్నాడు.

హెచ్. వి. కామత్: "యీ ప్రశ్నను పండిట్ పంత్ ఎంతకాలము వాయిదా వేయగోరుచున్నారు. దీనివలన బయటి ప్రపంచములో మనపై కించభావము కలుగును. (కలుగదని కొందరి ధ్వనులు) మన దేశములోకూడ ప్రజలకు విసుగుపుట్టును."

ఆర్. కె. సిధ్వా:—"దీనిని వాయిదా వేసి మనము ఏకీభావమునకు రాగలిగినచో బయటిప్రపంచమునకు పరిషత్తుపై గౌరవభావము కలుగును."

పండిట్ పంత్ అభిప్రాయమును సేథ్ గోవిందదాసుగారు గట్టిగా బలపరచిరి. అప్పుడు అధ్యక్షస్థానములో కూర్చున్న ముఖర్జీ సవరణను వాయిదా వేయుచున్నానని ప్రకటించెను.

రాష్ట్రములకు సంస్థానములకు మధ్య భేద భావం

రాష్ట్రములకు, సంస్థానములకు, ఇతర ప్రదేశములకు మధ్య ప్రస్తుతమున్న భేదాలను వచ్చే 10 ఏళ్ళలోగా రద్దుచేసి యూనియన్‌లోవున్న భాగములన్నింటినీ గ్రామ పంచాయతీలుగా ప్రజాస్వామిక పద్ధతులతో పునర్నిర్మింపవలెననీ, ప్రొ॥ కె. టి. షా మరొక సవరణను ప్రతిపాదించెను. రాష్ట్రములకు, సంస్థానములకు మధ్యగల భేదాలకు కారణమైనా వాటిని పదేళ్లలో రద్దు చేసి వేయవచ్చునని కూడా ఆయన వాదించెను. పన్నులు, న్యాయ విచారణ పద్ధతులు, రాకపోకలు, రవాణా, మున్నగు వానిలో గల భేదాలే ప్రస్తుత సమస్యలకూ పరస్పర ద్వేషమునకూ కారణము. అనీ, వీటిని మార్చి వేయుచు, గ్రామపంచాయతీలు దేశమును పునర్నిర్మించి వాటిని ఏకీకరింపవలెనని, ఇట్లు చేయడంవలన దేశము బలము, ముక్తి పొందునని ఆయన అన్నాడు.

ఈ ఆదర్శాలతో తాము ఏకీభవిస్తున్నాముగాని వాటిని ఇప్పుడే ఆమోదించటం అంత విశేషవంతం కాదనీ, ఈ పనులన్నీ పదేళ్లలో జరిగించవలెనను కోవటం తప్పనీ, అనంతశయనం అయ్యంగార్, ప్రొ॥ శిబన్‌లాల్ శక్సేనా వాదించిరి. గ్రామ పంచాయతీలు అవశ్యము పునరుద్ధరింపబడవలసి యున్నదిగాని, దీనికి చాల కాలం పట్టుననీ, సంస్థానముల విషయమై చాల తేడాలున్నమాట నిజమేగాని వాటిని ప్రస్తుతం ఎక్కువగా కదిలించగూడదనీకూడ అయ్యంగార్ వాదించెను.

ప్రొ॥ షాగారి సవరణ ఓటింగుకురాగా పరిషత్తు దానిని ఓడించినది.

సంస్థాన కాంగ్రెస్‌నుండి విడిపోవుటకు సోషలిస్టుల నిర్ణయం

భారతజాతీయ కాంగ్రెస్ ప్రఖ్యాతిపై వర్థిల్లదలచు బలహీనసంస్థ యని విమర్శ

హైదరాబాద్, నవంబర్ 17: హైదరాబాద్ సంస్థానకాంగ్రెసులో యిప్పటివరకు అంతర్భాగంగా ఉంటూ పనిచేయుచువచ్చిన హైదరాబాద్ సంస్థాన సోషలిస్టుపార్టీ కాంగ్రెస్‌నుండి విడిపోవలెనని గతరాత్రి జరిగినదాని సర్వసభ్య సమావేశంలో ఒకముఖ్య రాజకీయ తీర్మానంచేసినట్లు తెలియుచున్నది. సంస్థానకాంగ్రెస్ పై ధ్వజమెత్తుచు ఆ తీర్మానంలో యిట్లు తెలియజేయబడెను. "సంస్థాన కాంగ్రెస్ భారత జాతీయ కాంగ్రెసుయొక్క ప్రఖ్యాతిపై వర్థిల్లవలెనని ప్రయత్నించుచున్న సంస్థ. క్రమశిక్షణ, సంస్థ నిర్మాణ విషయాలలో అదిఎప్పుడూ బలయుతమైన సంస్థగాలేదు. ఇప్పుడుకూడ బలమైన సంస్థ కాదు. అది కేవలం బలహీనమైన మూడు రాష్ట్ర రాజకీయసంఘముల సంఘటితం మాత్రమే"

సంస్థాన భవిష్యత్తును గురించి ప్రస్తావించుచు తీర్మానం రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరుపుటను వ్యతిరేకించెను. ప్రజలు కోరుచున్న బాధ్యతాయుత ప్రభుత్వమును, ఇండియా యూనియన్‌లో హైదరాబాద్ చేరకను, ప్రభుత్వమే పూనుకొని ఎట్టి ఆలస్యములేకుండా వెంటనే అమలుజరుపవలెనని ఉద్ఘాటించెను.

పోలీసుచర్యలు, ప్రజాపోరాటం అంతమగుటతో హైదరాబాద్, ఇండియాలో ఒక భాగమైపోయినదని చెప్పుచు తీర్మానం హైదరాబాద్‌లో రాజ్యాంగపరిషత్తు ఏర్పాటుచేయవలసిన అవశ్యకత లేదని తెలియజేసెను.

"ఒకే రాజ్యంలో సర్వస్వతంత్ర హక్కులుగల రెండు రాజ్యాంగ పరిషత్తులుండుటకు అవకాశం లేదు. ఇటువంటిదేమైనా ప్రవేశపెట్టబడే యెడల ప్రతిఘాతకశక్తులు, ప్రజలదారిలో యింకా ప్రతిబంధకములు కలిగించుటకు అవకాశమిచ్చినట్లే కాగలదు." అని ఆ తీర్మానంలో తెలుపుచేయబడెను.

నిజాం నవాబు విషయం గురించి తీర్మానంలో "నిజాం నవాబు యొక్క చర్యలు నవాబుయొక్క అతనివంశం యొక్క రాజ్యాధికార హక్కును పోగొట్టునవే గాక, ప్రజాన్యాయ సభలో అతని విచారణ తప్పనిసరి చేసినవని" తెలియజేయబడెను. అతని భవిష్యత్తును గురించి, అతనివంశం భవిష్యత్తును గురించి అవసరమైతే లాంఛనంగా ప్రజానిర్ణయం తీసుకొని, దానికి బద్ధమై ఉండునట్లు మయవచ్చునని కూడ అందులో తెలియజేయబడెను.

"సంస్థానమును భాషాప్రాంతాలుగా విభజించు సమస్యను గురించి వెంటనే శ్రద్ధవహించి పరిష్కరించవలెను. అంతేగాని ఆలస్యం చేయరాదు. ఈ సమస్యను గురించికూడ లాంఛనంగా ప్రజానిర్ణయం తీసుకొనవచ్చును." అని తీర్మానం తెలియజేసెను

కమ్యూనిస్టులు హైదరాబాద్‌కు, భారతదేశానికి కూడ శత్రువులని తీర్మానం ఖండించెను.

అమెరికా బ్రిటనును బలపరుపవలెను

యుద్ధం అసంభవమగుటకు డిల్లియన్ పథకము

వాషింగ్టన్, నవంబరు 16: ఎయిల్ వ్యవసాయశాఖ కార్యదర్శి జేమ్సు డిల్లియన్ గతరాత్రి ఒక పథకమునుగూర్చి రాయిటర్‌కు వివరించి చెప్పెరి. ఈ పథకమును అవలంబించినయెడల 48 గంటలలో యుద్ధము అసంభవమగునని, అమెరికా యందలి ఆర్థికమాంద్యములు మూడు సంవత్సరములవరకు తొలగునని, ఇంగ్లండు తిరిగి కోలుకొనునని ఆయన చెప్పెను.

అమెరికా, బ్రిటన్ కామన్‌వెల్తులందలి యే ప్రదేశమునకైననుసరే మనుష్యులు, ద్రవ్యము, సరుకులు యథేచ్ఛగా నిర్నిరోధముగా వెళ్ళగలుగు 10 లేక 20 సంవత్సరముల ఆర్థిక యేర్పాటు నొకదానిని డిల్లియన్ సూచించెను. తన పథకముయొక్క ఉద్దేశ్యము [illegible] యూనియనును ప్రతిఘటించుటే అని ఆయన స్పష్టము చేసెను.


ఐరోపా వ్యవహారములలో అమెరికా నిశ్చితంతముగా పాల్గొనవలసిన యెడల ఐరోపాకు దగ్గరగా అమెరికాకు ఒక శక్తివంతమైన స్థావరము ముండవలెనని, ఈ స్థావరమును అమెరికావారు బలపరచి సోవియటు రష్యా సవాలు చేసినయెడల ఈ స్థావరము నుండి రష్యాను యెదుర్కొనవలెనని ఆయన చెప్పెను. ఇట్టి స్థావరము అమెరికా నున్నదని తెలిసిన యెడల రష్యా సవాలు చేయదు. ఎందుకనగా ముందు రానున్న పోరులో అమెరికా గెలవక తప్పదని వారెరుంగుదురు. కనుక ఐరోపా రష్యావారికి లొంగిపోక యుండుట అమెరికాకు అత్యవసరము. ఇప్పుడు ఐరోపాలో బలహీనముగా నున్న ఒకే ఒక స్థావరము బ్రిటను ఈ స్థావరమును అమెరికా బలపరుపవలెను.

రైలు ఉద్యోగులకు ఇండ్లు

మదరాసు, నవంబరు 15. 1949 ఆఖరులోగా 1.2 కోట్ల ఖర్చుతో 3000 యిండ్లు ఎం. ఎస్. ఎం; ఎస్. ఐ. ఆర్. రైల్వే ఉద్యోగులకు నిర్మించుటకు నిశ్చయింపబడెనని సదరు రైల్వేల ప్రచురణ శాఖోద్యోగి తెల్పుచున్నారు. రూ. 130 లలోపు జీతం గలవారి సదుపాయంకొరకై యివి ఉద్దేశింపబడినవి. యుద్ధానికి పూర్వం రైల్వేపనివారికి యిండ్ల సదుపాయం కంపెనీవారే యేర్పాటు చేసేవారు. ఇపు డవి వీలు లేకుండెను. పైగా అడ్జుడికేటరు అవార్డు ప్రకారం పనుల గంటలు తగ్గించి ఎక్కువమందిని నియమించవలసి వచ్చెను. వారంతా యిండ్లు దొరక్క యిబ్బంది పడుచున్నారు. కనుక [illegible] పనికి రావలసివచ్చే తరగతివారికైన ఇండ్లు కట్టించి యిచ్చే యేర్పాటు చేయుదలచిరి.

గ్లోబువార్తా సంఘం

ఎం. రాజగోపాలన్ గారు, గ్లోబువార్తా సంఘ మేనేజరు వారి మేనేజింగ్ డైరెక్టరు సీటరుగ్రీవుగారికి, 15 సాయంకాలం ద. ఇ. రచయితలసంఘ భవనమున [illegible] అల్పాహారముల విందొసంగిరి. పత్రికారచయితలు, పలువురు విందులో పాల్గొనిరి.



గంటల పంచాంగం

సర్వధారి సం॥ కార్తీక బ॥ విదియ

1948సం॥ నవంబరు 18 గురువారం

ను॥విదియ రా 11-21 [illegible] ప 4-26 వర్జ్యం ప 8-22 ల 9-59 కు.

బ॥తదియ నవంబరు 19 శుక్రవారం

ను॥ తదియ రా 10-24 మృ ప 4-13 వర్జ్యం రా 12-25 ల 1-59 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ కార్తీక బ॥ విదియ

గురువారం

పౌర విమానయానం

గత రెండు సంవత్సరముల లోను దేశమున పౌర విమానయానము అసాధారణమైన అభివృద్ధి పొందినదని వెల్లడించుచు, భారత ప్రభుత్వ పౌర విమానయాన శాఖ డైరెక్టరు జనరల్ ఘోషుగారు మొన్న పత్రికా విలేఖరుల సమావేశమునందు విమానయాన సౌకర్యముల నింకను వృద్ధి చేయుటకు భారత ప్రభుత్వము తలపెట్టిన పనులను వివరించిరి. ప్రస్తుత మున్న విమానాశ్రయముల వృద్ధిగురించియే ప్రభుత్వము శ్రద్ధ వహించుచుండెను గాని, నూతన విమానాశ్రయముల నిర్మాణము, యుద్ధకాలమున సైనికావసరములకు ఏర్పడిన విమానాశ్రయములను పునరుద్ధరించి, పౌర విమానయానాభివృద్ధికి దోహదము చేయుటను గురించి విచారించుచున్నట్లు కన్పించదు. భారత దేశము వంటి విస్తీర్ణమైన దేశమున పౌరవిమానయానాభి వృద్ధికి హెచ్చు అవకాశములుండుటే గాక, అట్టి అభివృద్ధి ఆవశ్యకము కూడ. ఏక ప్రపంచ దృక్పథమునకు హెచ్చు ప్రోత్సాహము విమానయానము వలననే లభించినది. వివిధ దేశముల మధ్య సంపర్కము హెచ్చినది. సన్నిహితత్వ మేర్పడినది.

భారత దేశమునందును విమానయానసౌకర్యముల అభివృద్ధి జాతీయైక్యతకు ఎంతగనో తోడ్పడగలదు. కనుక భారత ప్రభుత్వము ఈ విషయమై విశేష శ్రద్ధ వహింపవలసి యున్నది. ప్రస్తుతము అమలు నందున్న మార్గములనే గాక, క్రొత్త మార్గములనుకూడ అన్వేషింపవలసి యున్నది. యుద్ధకాలమున విజయవాడ సమీపములో గన్నవరమునందు సైనికావసరము నిమిత్తము అన్ని వసతులు గల విమానాశ్రయము నిర్మింపబడెను. ఈ విమానాశ్రయమును పౌర విమానయానమునకు గూడ వినియోగపడునట్లు చేయుటకు భారత ప్రభుత్వము ఆలోచించు చున్నట్లు లోగడ ప్రకటింపబడినది. ఘోషు గారి సమీక్షనుబట్టి ప్రభుత్వము వారీ విషయమున ఒక నిర్ణయమునకు, ఇంతవరకు రాలేదని స్పష్టమగు చున్నది. ఈ [illegible] [illegible]మునకు, జాప్యమునకు గల కారణములు దుర్జ్ఞేయములు. క్రొత్త అదనపు [illegible] హెచ్చు ఆదాయము లభింపచేయగల ఈపనిని ప్రభుత్వ [illegible] శాఖ వారు [illegible] విచారకరము. [illegible] ప్రభుత్వము ఈ [illegible] విమాన [illegible] మును పూర్తిగ [illegible] చేయుటకు నూతన సంకల్పించినది. అట్టి [illegible]ములో [illegible] విస్తరణకు

వల యానవిశాశములను గుర్తింపక పోవుట చింతగ కన్పించకమానదు.

పౌరవిమానయాన విస్తరణ సందర్భములో భారత ప్రభుత్వము గన్నవరము విమానాశ్రయమును పునరుద్ధరించుట, కాకినాడ విమానాశ్రయమునందు సౌకర్యములను వృద్ధిచేయుట మున్నగు విషయములను గమనింపవలసియున్నది.

భారత దేశమున పౌరవిమానయానము వృద్ధియగుటకు ప్రధాన కారణము ప్రమాదములు లేకుండుటేనని చెప్పవచ్చును. ఇందుకు బాధ్యులైన ప్రయాణికులు అభినందనీయులు. పౌరవిమానయానము వృద్ధిచేసి దేశావసరములను తీర్చుటకై వైమానికులు తయారగునట్లుగూడ చూడవలసి యున్నది. ఈ విషయమున ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపుట శుభసూచకము.

భారత పౌరవిమాన యాన పురోభివృద్ధి

డైరక్టర్ జనరల్ యస్. సి. ఘోష్ సమీక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 16: అంతర్జాతీయ విమానయాన శాఖలకు చెందిన 85 మంది ప్రతినిధులు [illegible]

[illegible]

'జాతీయక్షేమాన్ని విస్మరించి స్వలాభాపేక్షతో పెనగులాడుట హీనము'

సంకుచిత మతవర్గ దృక్పథాలను విడనాడ వలసిందని పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 16: నేటిసాయంత్రము ఇక్కడ గాంధీ మైదానంలో ఏర్పాటుచేయబడిన ఒక శిక్కుసభలో మాట్లాడుచూ ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ "సంకుచితమైన మత వర్గీయ దృక్పథములతో ఆలోచించుట చాల ప్రమాదకరము జాతీయ క్షేమమును విస్మరించి స్వలాభాపేక్షతో పెనగులాడుట హీనము" అని చెప్పిరి.

"సంకుచితమైన నూతనవిధ దర్శ్యము, మతతత్త్వము [illegible]

[illegible]

సంపూర్ణమైన విశ్వాసమున్నది. ఈ కారణముచేత తప్పక న్యాయము జరుగగలదని ఆశించుచున్నాము.

"కాశ్మీరము భారత దేశములోని ఒక అవయవము. అది అట్లే భవిష్యత్తు నందును ఉండగలదు. పాకిస్థాన్ కాశ్మీర ఆశలు వమ్ముకాగలవు. కాశ్మీర్ కొరకు పాకిస్థాన్ ఇకముందు ఎట్టి ప్రయత్నము చేసినను, అధిక కష్టములను [illegible] పొందవలసియుండును."

[illegible]

పాకిస్థాన్ లకు ఆక్రమించుకొనుచున్నారు. వట్టి గాళ్లతోనే ప్రధాని తన కారుదగ్గరకు నడచి వెళ్లిరి.

సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ సమస్యలను గురించి చర్చ

హైదరాబాద్, నవంబరు 16: ప్రస్తుతం హైదరాబాద్ సంస్థానమును ఎదుర్కొంటున్న వివిధసమస్యలనుగురించి చర్చించుటకుగాను సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గం రేపు సమావేశమగుచున్నది. ఈ సమావేశంలో సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారు తాము ఢిల్లీలో సంస్థాన [illegible] విషయమై నెహ్రూ, పటేల్ గార్లతో జరిపిన సంప్రదింపులను గురించి తెలియజేసెదరట.

[illegible]గారు, డా॥ జి. ఎస్. మేల్కోటె [illegible] గారు సమావేశమునకు ముందే రేపు [illegible] నుండి వచ్చెదరని భావింపబడుచున్నది.

క్రమశిక్షణ చర్యలు [illegible] జారీ చేయబడిన కాంగ్రెస్ సేవకుల నుండి సంజాయిషీ [illegible] విచారించుటకు గాను నియమించబడిన ఉపసంఘం ఆ విషయమై సమర్పించు నివేదికను కార్యవర్గం పరిశీలించును. సంస్థాన కాంగ్రెస్ నిబంధనావళిని సవరించుట, కాంగ్రెసులోకి నూతనంగా ప్రాథమిక సభ్యులను చేర్పించుట, మొదలగు విషయములను గూడ కార్యవర్గం పరిశీలించ గలదని తెలియుచున్నది.

ప్రధాని రెడ్డిగారు

మద్రాసు, నవంబరు 17: ప్రధానమంత్రి ఓ. పి. రామస్వామి రెడ్డిగారు నిన్న ఢిల్లీనుండి విమానంలో కొంచెం జ్వరంతో దిగిరి. బర్మాలో భారతీయుల ఆస్తుల గూర్చి ఒక రాయబార వర్గమును [illegible]

[illegible]

తొలగించినందున యీ సమ్మె జరుగుచున్నది. యజమానులు మిల్లుమూసిరి.

రజాకార్ ముప్పుతొలగి హైదరాబాద్‌లో పూర్తిగాశాంతిభద్రతలేర్పడినవి

సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16: హైదరాబాద్ సంస్థానకాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు నేడు పత్రికావిలేఖరులసమావేశంలో ప్రసంగించుచు సంస్థానంలో రజాకార్, కమ్యూనిస్టుబెడద [illegible]

హైదరాబాద్ భవిష్యత్తును గురించి అడుగగా, తీర్థగారు, హైదరాబాద్ సంస్థానం ప్రజాస్వామిక భారత దేశంలో అంతర్భాగంగానే ఉండుననీ, దాని భవిష్యత్తు భారతదేశ పరిస్థితులను బట్టి, సంస్థాన రాజ్యాంగ పరిషత్ చే నిర్ణయించబడుననీ, చెప్పిరి.

[illegible]

300 మంది కాంగ్రెస్ సేవకులపై క్రమశిక్షణ చర్య

[illegible]

ముందు దిగ్బంధనాన్ని సడలిస్తేనే బెర్లిన్‌పై రష్యాతో సంప్రతింపులు

అమెరికన్ అధ్యక్షుడు ట్రూమన్ స్పష్టీకరణ: పశ్చిమరాజ్య విదేశాంగమంత్రుల నిర్ణయం

పారిస్, నవంబరు 17: బెర్లిన్‌పై విధించిన దిగ్బంధమును ఎత్తివేసిన తరువాతనే, అగ్రరాజ్య చతుష్టయం సంప్రతింపులను ప్రారంభించడానికి వీలవుతుందని, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాలు ఇవాట్-లై ల సంయుక్త విజ్ఞాపనకు సమాధాన మివ్వనున్నవి.

మూడుపాశ్చాత్యరాజ్యములు విడివిడిగా ఈ ధోరణిలో ప్రత్యుత్తరములు పంపబోతున్నవని తెలియవచ్చింది. బెర్లిన్ సమస్యను పరిష్కరించుటకు తాము చేయగల ప్రయత్నం అంతా చేసితిమనీ, కాని బెర్లిన్‌పై అనవసరంగా దిగ్బంధం విధించి [illegible]

[illegible]

ద్వారానే ఈ సమస్య పరిష్కారం కావలెననీ, వారు విస్పష్టంచేయగలరని తెలియుచున్నది. డా॥ బ్రామ్‌గ్లియా తిరిగి ఏమైనా క్రొత్త ప్రతిపాదనలు చేయదలచుకుంటే, వాటిని శ్రద్ధగాపరిశీలించడానికి తాము సిద్ధముగా ఉన్నామని కూడా వారు తెలియజేయుదురు.

నవంబర్ 13వ తేదీన డా॥ ఎవాట్ ట్రిగ్వేలీ అగ్రరాజ్యములకు చేసిన విజ్ఞప్తిని గురించి యేమి చేయవలయునో నిర్ణయించుకొనుటకై పశ్చిమరాజ్య విదేశాంగమంత్రులు నేడు 45 నిముషములపాటు పారిస్‌లో సమావేశమై చర్చించిరి. బ్రిటన్ [illegible]

[illegible]

ఉన్నప్పటికీ, యునుంతో అంగీకరించిన సూత్రములకు అనుగుణంగానే ఉండునని తెలియుచున్నది.

ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 16: సోవియట్ అధికారులు బెర్లిన్‌పై దిగ్బంధన తొలగించనంతవరకూ, జర్మనీ ప్రతిష్టంభన విషయమై, అగ్రరాజ్య చతుష్టయ సమాలోచనల పునః ప్రారంభమునకు అమెరికా ఒప్పుకొనదు అని ట్రూమన్ అధ్యక్షుడు నేడు, కీవెస్టు (ఫ్లోరిడా) లో పత్రికా విలేఖరుల సమావేశమున ప్రసంగించుచూ, ఖండితముగా చెప్పెను.

మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొనవలెననే సంకల్పం యింతవరకు లేదని, ఒకవేళ స్టాలిన్‌ను కలుసుకొనవలెనని అనుకొన్నా తానుమాత్రం వాషింగ్టన్ వదలివెళ్లేది లేదని, వాషింగ్టన్‌కు విచ్చేయవలసినదిగా లోగడ మార్షల్ స్టాలినుకు తాను పంపిన ఆహ్వానం కాలదోషం పట్టకుండా యింకా నిలచియే ఉన్నదని, ట్రూమన్ వెల్లడించెను.

బెర్లిన్ ప్రతిష్టంభనా పరిష్కారమునకు ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు ఎవాట్ కార్యదర్శి శ్రీ యిటీవల అగ్రరాజ్యములకు చేసిన విజ్ఞప్తికి, ట్రూమన్ పై విధంగా సమాధాన మిచ్చెను. వివిధ దేశముల నాయకులు పరస్పరం కలుసుకొనుట, పరస్పర విశ్వాసమును పెంపొందించుకొనుట యొక్క ప్రాధాన్యతను, మాస్కో రేడియో వివరించిన ఒకగంట తరువాత, ట్రూమన్, ఎవాట్, లీ, విజ్ఞప్తికి, పై సమాధానమును పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించెను.

ఎవాట్, లీ, విజ్ఞప్తికి సోవియట్ సమాధానం

వాషింగ్టన్, నవంబరు 16: బెర్లిన్ ప్రతిష్టంభనా పరిష్కారం విషయమై, ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు డా॥ ఎవాట్, కార్యదర్శి, ట్రిగ్వేలి యిటీవల అగ్రరాజ్యములకు చేసిన విజ్ఞప్తికి, సోవియట్ రష్యా, తన డిప్యూటి విదేశాంగమంత్రియైన ఆంద్రీవిషనిస్కీ ద్వారా ఈ దిగువ సమాధానము పంపినట్లు మాస్కో రేడియో నేడు వెల్లడించెను.

"అగ్రరాజ్యముల మధ్య ప్రస్తుతం ఏర్పడిన విభేదములను పరిష్కరించుటకు [illegible] చేయుచున్న ప్రయత్నములకు సోవియట్ ప్రభుత్వం కృతజ్ఞతాపూర్వకంగా [illegible]

[illegible]

చైనా కమ్యూనిస్టు సేనల పలాయనం

(1-వ పేజీతరువాయి)

వంగాని అసంభవం అని ప్రభుత్వం అంటున్నప్పటికీ, చాలామంది ప్రభుత్వఉన్నతోద్యోగులలో నైరాశ్యం స్పష్టంగాకన్పించుచున్నది. చైనా ప్రభుత్వ వ్యవహారములు యింతవరకూ యథాప్రకారమే సాగుచున్నవి కాని, శాసనసభ సమావేశం ఎజెండాలో, ప్రభుత్వోద్యోగులకు హెచ్చు జీతాలు, నీటిసరఫరా, మొదలైన విషయాలేమీ చర్చనీయాంశములుగాలేవు. ఉత్తరమున, జనరల్ లిన్‌పావో నాయకత్వమున మంచూరియన్ కమ్యూనిస్టుసేనలు, "గ్రేట్ వాల్"ను దాటి, బయలుదేరి, పీపింగ్‌కు తూర్పుగా 150 మైళ్ళ దూరములోనున్న పూనింగ్ వద్ద కమ్యూనిస్టుసేనలతో కలయుటకు సాగివచ్చుచున్నవి.

బొగ్గు ఉత్పత్తికేంద్రమైన టాంగ్‌షాన్ రక్షణకు జరిగే పోరాటంకొరకు ప్రభుత్వసేనలు తమ బలమును సమాయత్తం చేసుకొనుచూ, సాగివచ్చుచున్న కమ్యూనిస్టు సేనలతో తలపడకుండా తప్పించుకొనుచున్నవి. పీపింగ్ రంగంలో, ప్రభుత్వ సేనలు తమ రక్షణశ్రేణులను కుంచింపచేసుకొనుచు, టుయాన్‌షాన్ పై పూర్తిగా కొంతదూరం ఉపసంహరించుకొనుచున్నట్లు తెలియుచున్నది. టుయాన్‌షాన్, టీన్‌స్టిన్‌కు ఈశాన్యంగా 110 మైళ్ళ దూరంలో ఉన్న చిటాంగ్ షాన్ బొగ్గు ఉత్పత్తికేంద్ర రక్షణకోసం ప్రభుత్వ మోటారు శకటదళములు, టీన్‌స్టిన్ కుండా, పీపింగ్ నుంచి, ఆగ్నేయదిశగా నిరంతరం సాగిపోవుచున్నవి.

బ్రిటిష్ ప్రజల దుస్థితి

చిన్‌వాంగ్ టౌల్‌లో యింకా మిగిలి ఉన్న బ్రిటిష్ ప్రజలు మిగతా చైనాతో రైల్వే సంబంధంలేకుండా చిక్కిపోయిరి. ఈ రేవుపట్టణం చుట్టూ ఉన్న భూభాగమును కమ్యూనిస్టుసేనలు ఆక్రమించుకొనుటతో యీ పరిస్థితి సంభవించింది.

యాంగ్‌ట్సీనదికి దక్షిణంగా ఉన్న అన్హ్వే, కియాంగ్సు, చెకియాంగ్ ఫుకీయన్ రాష్ట్రములలోని, అమెరికన్ పౌరులంతా వెంటనే ఖాళీచేసి సురక్షిత ప్రాంతములకు పోవలసినదని, యీ రాష్ట్రముల పరిస్థితి, ప్రమాదకరంగా పరిణమించుచున్నదని, తరువాత, తరువాత, చైనా నుండి బయటపడే మార్గంకూడా దుర్లభం కాగలదని, అమెరికన్ అధికారులు, తమ వారికి హెచ్చరికచేసిరి. కాని, షాంగ్‌హైలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్, యిప్పుడు వ్యాపించుచున్న ఆందోళనకర పుకార్లు నమ్మవద్దని, అక్కడి బ్రిటిష్ ప్రజలకు సలహాయిచ్చెను.

ధనిక కుటుంబాల వలస

షాంగ్‌హైనుంచి, కమ్యూనిస్టు ముట్టడి ప్రమాదం సంభవించగల యితర నగరముల నుంచి, ధనిక చైనాకుటుంబములు, అసంఖ్యాకముగా, కాంటన్‌కు, బ్రిటిష్ కాలనీయైన హాంగ్‌కాంగ్ తరలిపోవుచున్నారు.

నాన్‌కింగ్ నుంచి [illegible] [illegible] క్రిక్కిరిసి ఉన్నవి. రైళ్లే కమిటీలనుకూడా పట్టుకొని ప్రయాణం చేయుచున్నవారు అనేకమంది, యిరుగడ [illegible] రైలు పట్టాలపై [illegible]

నాన్‌కింగ్‌లో పరిస్థితి [illegible] ఉన్నది. పడిపోయిన ధరలు మళ్లీ పెరిగినవి. [illegible] కొరతలు [illegible] ఉన్నవి. [illegible] జరిగే భయంకర పోరాటము [illegible] నాన్‌కింగ్ ప్రజానీకమునకు, [illegible] లక్ష్యం [illegible].

[illegible] నారాయణస్వామిగారి విడుదల

[illegible] కాంగ్రెస్ [illegible] సభ్యులు జి. నారాయణస్వామిగార్ని (మాయవరం) [illegible] నుండి విడుదలచేయుమని ప్రభుత్వంవారు ఉత్తర్వుచేసిరి.

సమితి ధర్మకర్తృత్వ సంఘంలో భారత-దక్షిణాఫ్రికా ప్రతినిధుల ఘర్షణ

ఎరిక్‌లో ఆరోపణలను ఖండిస్తూ యూనియన్ ప్రభుత్వంపై శ్రీమతి విజయలక్ష్మి ఎదురారోపణ

పారిస్, నవంబరు 16: నైరుతిఆఫ్రికా భవిష్యత్తు విషయమై ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వసంఘంలో దక్షిణఆఫ్రికా, భారత ప్రతినిధివర్గనాయకులు తిరిగి యీరోజు గూడా తీవ్రముగా ఘర్షణ పడిరి.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వ పాలనక్రింద ఉంచలేదని, ధర్మకర్తృత్వ పరిపాలనను సంబంధించి వార్షిక నివేదికలను సమర్పించలేదని ఆరోపించుచూ, నైరృతి ఆఫ్రికాకు ఐక్యరాజ్య సమితి తరఫున ఒక విచారణ సంఘమును పంపవలెనని కోరుచూ, భారత ప్రతినిధివర్గ నాయకురాలు, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ధర్మకర్తృత్వ సంఘంలో ఒక తీర్మానమును ప్రతిపాదించెను.

నైరుతి ఆఫ్రికా విషయంలో ధర్మకర్తృత్వపాలన ఒడంబడికకు ఒప్పుకొనవలసిన బాధ్యత నైతికంగాగాని, న్యాయశాస్త్రరీత్యాగాని దక్షిణాఫ్రికాకు లేదని, దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు ఎరిక్‌లౌ తన పూర్వవాదమునే పునరుద్ఘాటించెను. గతించిన నానాజాతి సమితి, యిప్పటి ఐక్యరాజ్య సమితిని తనకు వారసురాలుగా నియోగించిపోలేదని, అందుచేత, నానాజాతి అధికారములు, ఐక్యరాజ్యసమితికి సంక్రమించే వీలులేదని, యిప్పటికి మూడు సంవత్సరములుగా భారతదేశం, దక్షిణాఫ్రికాపై కక్షుగట్టి పగసాధించ ప్రయత్నించుచున్నదని లౌ వాదించెను.

ధర్మకర్తృత్వసంఘం సమితి ప్రణాళిక నిబంధనలకు సంబంధించి సంకుచితమైన న్యాయశాస్త్ర మీమాంసకు దిగక, ధర్మకర్తృత్వ ఒడంబడిక కుదురువరకూ, నైరుతి ఆఫ్రికా ప్రజం కిప్పుడున్న హక్కులను గుర్తించవలెనని శ్రీమతి పండిట్ హెచ్చరించెను.

మూడు సంవత్సరములుగా భారతదేశం దక్షిణాఫ్రికాపై కక్షుగట్టి పగ సాధించ ప్రయత్నించుచున్నదని, ఎరిక్‌లౌ, చేసిన ఆరోపణకు సమాధాన మొసంగుచూ ఇంత బాధ్యతారహితంగా యిటువంటి ఆరోపణ చేయుట దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకునకు తగదని, భారతదేశమునకు, ఏదేశం పైనగూడా పగలేదని శ్రీమతి పండిట్ ఉద్ఘాటించెను.

"ప్రపంచంలో యేప్రాంతంలోనైనా యేయూపంలోనైనా సరే, జరిగే అన్యాయం...

కర్తృత్వపాలన ఒడంబడికకు దక్షిణ ఆఫ్రికా నిరాకరించుట యిది మూడవ పర్యాయం. క్రిందటిసారి లేక్‌సక్సెస్‌లో జరిగిన చర్చ సందర్భములో, నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా ధర్మకర్తృత్వపాలన క్రింద పెట్టవలెనని ధర్మకర్తృత్వ సంఘ సభ్యులు దక్షిణాఫ్రికాను గట్టిగా కోరినట్లు ... దక్షిణాఫ్రికా తన చర్యను పునరాలోచించుకొని, ధర్మకర్తృత్వ ఒడంబడికను సమర్పించునని ఆశించుట జరిగెను. కాని ఈ ఆశ ఫలించలేదు. ఇక యీ ఘట్టంలో, సమితి ప్రణాళిక నిబంధనల అన్వయమునకు సంబంధించి సంకుచిత న్యాయశాస్త్ర మీమాంసలలోకి దిగుటకు వీలు లేదని, ప్రస్తుత చర్చలవల్ల స్పష్టపడినది: ధర్మకర్తృత్వ ఒడంబడిక కుదిరేవరకూ, నైరుతి ఆఫ్రికా ప్రజలకు ప్రస్తుతం ఉన్న హక్కులను గుర్తించవలెను. మాండేటరీ పరిపాలన అమలులో ఉన్నంతకాలము దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం తన ధర్మకర్తృత్వపాలనకు సంబంధించి సమర్పించే వార్షిక నివేదికలను, శాశ్వత మాండేటరీ కమీషన్ తనిఖీ చేయుచుండవలెను. ధర్మకర్తృత్వసంఘమే శాశ్వత మాండేటరీ కమీషన్‌గా పనిచేయుచూ, నైరుతి ఆఫ్రికా ప్రజల విన్నపములు ఆలించవచ్చును. కనుక ఈ రెండు హక్కులను గుర్తించుట అవసరం.

నైరుతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికాకు, పరిపాలన హక్కులు మాత్రమే ఉన్నవి. గాని, దానిని తనలో కలుపుకొనే సర్వస్వతంత్రాధికారం లేదు. నైరుతి ఆఫ్రికాను యూనియన్‌లో కలిపివేయుట...

ఆఫ్రికాపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, దక్షిణాఫ్రికా ప్రతినిధి ఎరిక్ లౌ నేడు ఆక్షేపించెను.

దక్షిణాఫ్రికా భారతీయుల నాయకుడుగా వారి తరఫున ఐక్యరాజ్య సమితిలో నివేదించుటకు వచ్చిన ప్రతినిధి అయిన డా॥ యూసుఫ్‌దాదాను గురించి ఇతడు మాట్లాడుచు ... ప్రపంచంలోని ప్రధాన కమ్యూనిస్టు నాయకులు 500 మందిలోనూ ఒకడని తెలియజేసెను. డా॥ నాయకు ప్రసంగాలను, కరపత్రాలను ఇండియా ప్రతినిధులు దక్షిణాఫ్రికాను విమర్శించుటంలో ఉపయోగిస్తున్నారు కనుక దానా కమ్యూనిస్టు ధోరణిని బయట పెట్టుచున్నానని లౌ చెప్పెను.

నైఋతి ఆఫ్రికా ధర్మకర్తృత్వాన్ని ఐక్యరాజ్యసమితికి ఒప్పగించవలసిన బాధ్యత దక్షిణాఫ్రికాకు లేదని ప్రతిఘటిస్తూ, నానా జాతి సమితి ఐక్యరాజ్య సమితికి తన వారసత్వాన్ని సంక్రమింపచేయలేదని ఇతడు వాదించెను.

లూ వ్ ప్ర సం గం

ఎరిక్ లూ వ్ నైఋతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో సన్నిహితంగా చేర్చుట అక్రమం కాదని చెప్పుచూ ఈ క్రింది విధముగా వాదించెను.

"దక్షిణాఫ్రికా..."

గాంధీ హత్యకేసు విచారణ

న్యాయమూర్తి ప్రశ్నలకు మదన్‌లాల్ సమాధానం

ఎర్రకోట, (ఢిల్లీ) నవంబరు 16: ప్రాసిక్యూషను వాఙ్మూలమును మదన్ లాలు చదివిన తరువాత న్యాయమూర్తి అతని ప్రశ్నించెను.

1947 సం॥ అక్టోబరులో నుప్తాడు అను నాతడు తనను డా॥ జైయినుకును పరిచయము గావించినమాట, డా॥ జైయినును తాను అనేకసార్లు చూచినమాట వాస్తవమేనని మదన్‌లాల్ చెప్పెను. కాని అహ్మద్‌నగరులో తానొక పార్టీ నేర్పరచెనని, గాంధిమహాత్ముని చంపుటకు ఆ పార్టీ ఆయుధములను మందుసంచు సామగ్రిని సేకరించెనని, సవర్కారు తన వీపు మీద తట్టి పని సాగించవలసినదని తనతో చెప్పెనని 1948 సం॥ జనవరి మొదటివారములో తాను డా॥ జైయినుకుతో చెప్పినమాట ...

ముగా ఖండింపబడు ... భారతదేశముకూడా మనకు ఒక్క ఘంటా సర్వనాశనము కాగలదు.

పాకిస్తానునుండివచ్చిన కాందిశీకులు హిందువులకు నివాసముల ... ఇండియాలోని ముసల్మానుల తావు ఇవ్వవలెనని మాట ... సలహా నిచ్చిరి. పాకిస్తానులో ... హిందువులకు ఇండియాలోని ముసల్మానులు నష్టపరిహారము ... సింగుగారు సూచించిరి. ఆయన ... నాకు సత్యముగా కన్పించెను. ప్రస్తుత ... కన్పించెను. ఢిల్లీలో గాంధిమహాత్ముని చుట్టును ముసల్మానులు ... కాందిశీకులకు హిందువుల మెం... ఆ మహాత్ముని చెవికెక్కలేదు. ఆయన చేసిన ... విషయము ... ఆయన ... పెట్టిన ఉపవాసము నధిక్షేపించుటకును నేను సంకల్పించితిని. ఈతలంపు నన్ను వెంటాడుచునే యున్నది.

గాంధీజీ ఉపవాసదీక్ష ఫలితముగా ...

మదన్‌లాల్ వాఙ్మూలము

విష్ణుకర్కరే పరీక్ష

జాతి వైషమ్యాలకు కమ్యూనిస్టులు కారకులట!

ఐక్యరాజ్యసమితి దీనిపై

దక్షిణాఫ్రికా వైఖరి సక్రమమే

రక్షాపై విషమ

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 17:

వేరుసెనగ: (582 పౌ 1-కి ఎక్స్ కోస్టాగిడ్డంగులు) మెషిన్(సేల్సుటాక్సుతో సహా) బజారు(పాతది) రు. 149, 150
ఆఫీసువద్ద రు.
వేరుసెనగనూనె: ఎక్స్‌పెల్లర్ (టాల్‌కోట్)
(సేల్సుటాక్సుతోసహా) రు. 810-0-0
(గ్యారంటీ)
ఆముదం బజారుడెలివరీ ఎక్స్‌పెల్లర్ వర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గంటి రు. 350-0-0
కొబ్బరినూనె (39 పౌనుల డబ్బా) రు. 33 0 0

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు 16 2 0 పెట్టా బంగారు తులం 113 12 0 మూసబంగారు 112-0-0 సమవెండి తులం 100-కి (రెడి) 77 0 వెండి తులం 1 3 0

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 16

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	81.77
నిన్న		81.68
ముగింపు	వెల	81.79
నిన్న		81.71

నోటీసు

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచడమేమనగా, మద్రాసు పార్కుటౌను, నెం 3, ... చెట్టి వీధి యందు నివసించుచున్న శ్రీ ఆర్. ఎస్. రాజగోపాల్ గారికి నేను యిచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ యిందుమూలముగా రద్దు చేయబడినది.

కోట శ్రీరంగరాజయ్య,
88, నారాయణమొదలి వీధి, జి. టి. మద్రాసు

ప్రకటన

నందిగామ తాలూకా పీసపాడు గ్రామములో ఈ క్రింద వ్రాలు చేసినవారమగు మాకు కమ్యూనిస్టుపార్టీతో యేమాత్రము సంబంధము లేకపోయినప్పటికిన్నీ మా గ్రామములో నున్న మా విరోధులు పార్టీలవలనను వ్యక్తిగత కక్షల మూలమునను కాంగ్రెసు గ్రూపుల మూలమునను మామీద తప్పుడు రిపోర్టులు పంపుచున్నట్లు తెలియుచున్నది. కనుక మాకు కమ్యూనిస్టు పార్టీతో యెట్టి సంబంధము లేదనిన్నీ పై అబద్ధపు ప్రచారమును యెవరును నమ్మవద్దనిన్నీ తెలియజేయుచున్నాము. మరియు మేము ఆంధ్ర జ్యోతి సభ్యాడు ... గారి అధ్యక్షతను నడుపబడుచున్న కాంగ్రెసు వర్కర్సు ఆఫీసు ద్వారా కాంగ్రెసు నిర్మాణకార్యక్రమమునకు పూర్తిగా తోడ్పడి మన ప్రభుత్వమును పూర్తిగా బలపరచుచున్నామని తెలియజేయుచున్నాము.

1 వాసిరెడ్డి వీరభద్రయ్య, 2 యా సూర్యనారాయణ, 3 యా శ్రీమంతు, 4 యా హనుమయ్య, 5 యా ... , 6 యా రామయ్య, 7 యా ... , 8 యా నాగయ్య, 9 యా గంగాధరం, 10 ... , 11 యా వెంకటసుబ్బయ్య, 12 యా నాగేశ్వరరావు, 13 యా సుబ్రమణ్యం, 14 యా ... , 15 యా ... , 16 యా ... , 17 యా వెంకటపతి, 18 ... , 19 ... , 20 ... , 21 ... , 22 యా ... , 23 యా ... , 24 ... , 25 ... , 26 యా ... , 27 యా ... , 28 సూర్యదేవర వెంకటపతి, 29 యా ... , 30 ...

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవాలు

రాష్ట్రంలో పలుచోట్ల అభినందన సభలు

భారత నాయకాగ్రణి, ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూ 60 వ జన్మదిన ఉత్సవములు ఆంధ్రదేశమంతటా అత్యంత ప్రేమానురాగములతో నవంబరు 14 న జరుపబడినవి.

కొన్ని చోట్లజరిగిన ఉత్సవములవృత్తాంతములు ఈపత్రికలో ఇదివరకే ప్రచురితమైనవి. ఇంకా కొన్ని ముఖ్యప్రదేశములలో జరిగినవాటి వృత్తాంతముల నిచ్చుట ప్రచురించుచున్నాము.

రాజమహేంద్రవరం

నవంబరు 15: పండిత జవహర్లాల్ నెహ్రూ 60వ జన్మదినోత్సవము నిన్న నిచ్చటి జండా పంజాయుంచిన కాంగ్రెస్ ఆధిపత్యమున జరుపబడెను. సాయంత్రం నెహ్రూ చిత్రపటమును వూరేగించిన పిమ్మట శ్రీ ముట్నూరి సోమసుందరంగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో నెహ్రూ జీవిత విశేషములను, ఆయన అడుగుజాడలలో భారత ప్రజానీకం నడచుకొనవలసిన ఆవశ్యకతను వివరించుచు పలువురు ప్రముఖులు ప్రసంగించిరి.

తాడేపల్లిగూడెం

నవంబరు 14: ఈ తాలూకా కాంగ్రెస్ అధ్వర్యమున పండిట్ నెహ్రూ 60 వ, జన్మదినోత్సవము పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వాకుంజీపురపు మాధవరావుగారి అధ్యక్షతను జరిగెను. గుణగణములను పొగడుచూ, వారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం తెల్పుచూ, చేతిరెడ్డి సత్యనారాయణ, పాకం నారాయణరావు, దద్దనాల లక్ష్మీనారాయణ గార్లు యింకా పలువురు ప్రసంగించిరి.

చీరాల

నవంబర్ 15: పండిత జవహర్లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం సందర్భమున నిన్న నిచ్చట రావుల హరిప్రసాదరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. భారతమాత స్వాతంత్ర్య సంపాదనకు నెహ్రూ పండితుడు చేసిన సేవ త్యాగము కొనియాడుచూ యనమండ్ర వెంకటప్పయ్య. టి. యల్. కాంతం, బోలిన వెంకట సుబ్బయ్య చౌదరిగార్లు యింకను పలువురు ఉపన్యసించిరి. మునిసిపల్ కమీషనరు ఆర్. గణపతిరావుగారు పిల్లలకు పండ్లు పంచిపెట్టిరి. సభాస్థలికి 'నెహ్రూ పార్కు' అని నామకరణము చేయుటకును అచ్చట పార్కు వేయుటకును తీర్మానింపబడెను. కార్యక్రమములో పేరాల యాదవ సంఘమువారు గూడ పాల్గొనిరి.

పేరాల

పేరాలలో పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున నందం వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. నెహ్రూగారి జీవితము, వారు దేశమునకు చేసిన అఖండ సేవాత్యాగములు గురించి ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య, ఆర్, డి. నాథంగార్లు తదితరులు ఉపన్యసించిరి. పండిట్ నెహ్రూగారికి భగవంతుడు ఆయురారోగ్యములు ప్రసాదించవలెనని పరాత్పరుని గోరుచూ ఒక తీర్మానము చేయబడెను. (స్వ. వి)

చిత్తూరు

నవంబరు 15: చిత్తూరుజిల్లా తాలూకా పట్టణ కాంగ్రెసువారల అధ్వర్యమున ఇచ్చట పండిత జవాహర్‌లాల్ నెహ్రూ 60వ జన్మదినోత్సవము సందర్భమున నిన్న ఉదయం నెహ్రూ పటము ఊరేగింపు, సాయంత్రం ఆర్. వెంకట రెడ్డి అధ్యక్షతను సభజరిగినది. నెహ్రూగారి దేశసేవ త్యాగముల గురించియు, కే. చి. నరశింగరావు. కే. సి. వెంకటరాజు, యస్ విశ్వనాథ అదినారాయణయ్య, సుబ్రహ్మణ్యం గార్లు, ఉపన్యసించిరి.

మదనపల్లి

నవంబరు 15: నిన్న సాయంకాలం స్థానిక కల్చరల్ క్లబ్ యాజమాన్యన, స్వతంత్రభారత ప్రథమ ప్రధానామాత్యుడు పండిత జవాహర్లాల్ నెహ్రూగారి జయంతి జరిగెను. శ్రీ ఇ. ఎస్. సుబ్రమణ్యంగారు అధ్యక్షతవహించిరి. హెచ్. సుందరరావు, ఓ. రాజగోపాలన్, సుబ్బారావు మొదలగువారు నెహ్రూగారి ప్రతిభ న, నాయకత్వమును, దేశసేవగురించి విపులముగా ప్రసంగించిరి.

హిందూపురం

నవంబరు 15: ప్రధానామాత్యుడు పండిత నెహ్రూగారి 60 వ జన్మదినోత్సవము నిన్న ఉదయమునుండి సాయంకాలమువరకు యిచట అనేక సంస్థలవారిచే జరుపబడెను. విద్యార్థి కాంగ్రెసు యాజమాన్యం హైస్కూలులో మునిసిపల్ చైర్మన్ వెంకటశేషయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. డి. సూర్యనారాయణరావు, మృత్యుంజయశాస్త్రి, నరసింహయ్య, రామకృష్ణయ్య మొదలగు వారు పండిత నెహ్రూ జీవిత విశేషాలను విపులీకరించిరి. స్కూలు ఆవరణములో నెహ్రూ జయంతి జరుపడానికి మునిసిపల్ కమీషనరు నిరాకరించాడనియు, పాతచిప్పిలు ప్రభుత్వాన్ని యింకా సెమురువేసుకొంటూ కొందరు అధికార్లు దేశాభ్యుదయానికి అడ్డుతగులుచున్నారనియు, కొందరు ఉపన్యసించిరి.

యెమ్మిగనూరు

నవంబరు 15: పండిత నెహ్రూ 60 వ జన్మదినోత్సవం, నిన్న నిచ్చట పంచాయతీబోర్డు ఆఫీసువద్ద అధ్యక్షుడు ఎం. సోమప్పగారు భారతపతాకను ప్రతిష్ఠించుటతో ప్రారంభమయ్యెను. తర్వాత నెహ్రూ పటం ఊరేగింపు జరిగెను. పానరంచంద్ 1500 మంది పిల్లలకు మిఠాయి పంచిపెట్టెను. సాయంకాలం బి. గురు రాజారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో బి. హనుమంతరావు, మహమ్మద్ గౌస్, జి. ఎం. గంగన్న, ఎ. డి. ప్రసాద్, డి. వి. శివరావుగార్లు నెహ్రూ ప్రతిభావిశేషములగురించి ఉపన్యసించిరి.

కడప

నవంబరు 15: పండిత జవాహర్‌లాల్ నెహ్రూగారి జన్మదినోత్సవము సందర్భమున నిన్న నిచ్చట కాంగ్రెసు కార్యాలయమునుండియు, తత్వజ్ఞానసభా మందిరమునుండియు రెండు ఉత్సవములు బయలుదేరి ముద్దుకృష్ణ నాటక భవనముదగ్గర చేరి, అచ్చట కె. కోటిరెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. కె. రామసుబ్బమ్మ, ఎన్. రంగారెడ్డి, సి. ఎల్. నరసింహారెడ్డి, శంభురెడ్డిగార్లు నెహ్రూగారి జీవితసంగ్రహమును, వారు దేశ స్వాతంత్ర్యమునకై గావించిన త్యాగమునుగూర్చి మాటలాడిరి. వారికి దీర్ఘాయురారోగ్యములు భగవంతుడు ప్రసాదించుగాక అనియు, అనేక సంవత్సరములు దేశసేవచేయుగాక అనియు ప్రార్థించిరి. మునిసిపల్ హైస్కూలులో కమీషనరు రామమోహనరావుగారు జవహర్‌లాల్ నెహ్రూగారి ఛాయాపటమును ఆవిష్కరించిరి.

ప్రొద్దుటూరు

నవంబరు 15: నిన్న పండిత నెహ్రూ జన్మదినోత్సవ సందర్భపు ఊరేగింపు 144 వ సెక్షన్ అమలులో నుండుటవల్ల స్థానిక సబ్ మేజిస్ట్రేటుగారి అనుమతితో జరిగెను. కె. బాలనారాయణరెడ్డి (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో నెహ్రూ నాయకత్వమును-దేశసేవను గురించి అధ్యక్షుడు కొండారెడ్డి జి. మద్దయమునిరావు మొదలగువారు ఇతోధిక దేశసేవ చేయుటకై నెహ్రూకు దేవుడు ఆయురారోగ్యములనివ్వ ప్రార్థించిరి.

ఓరుగల్లు

నవంబరు 14: పండిట్ నెహ్రూగారి జన్మదినోత్సవ సందర్భమున నేడుదయం పతాక వందనోత్సవము జరిగినది. సాయంత్రము "జనగణమన" ప్రార్థనతో బహిరంగసభ ఎం. ఎస్. రాజలింగంగారి అధ్యక్షతన జరిగెను. రెబ్బాప్రెగడ మందేశ్వరశర్మ, పాములపర్తి సదాశివరావు, కాళోజీ రామేశ్వరరావు, బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావుగార్లు ఉపన్యసించిరి. వరంగల్ కోటలోను హన్మకొండలోను నెహ్రూ జన్మదినోత్సవములు జరిగినవి.

కర్నూలు

నవంబరు, 15: పండిత జవాహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవము నిన్న నిచ్చట ఉత్సాహభరితముగనే జరుపబడెనుగాని, కాంగ్రెసు వాదులలో విభేదములవల్ల కొంత 'కళంకము' ఏర్పడెను. అధికార కాంగ్రెసువారు ఒక ఊరేగింపు, సభ; వారితో ఏకీభవించనివారు లోకసేవాసంఘమను పేర వేరే ఊరేగింపు, సభ జరిపిరి. పోలీసువారు ఉభయులకు అనుమతి నొసంగిరి. ఉభయపక్షములు నెహ్రూ పటములతో పెద్ద ఊరేగింపులు జరిపిరి.

పెద్ద బజారులో లోకసేవాసంఘంవారి ఊరేగింపు ముందు జరిగెను. వారు ముందుకు పోవుచుండగా రెండవపక్షం ఊరేగింపు వారిని దాటి ముందుకుపోయి సభాస్థలి చేరెను. అచ్చట వారి సభ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు జి. కె. శ్రీ గిరిరావుగారి అధ్యక్షతను జరిగెను. గాలి నారాయణరావు, దేవీప్రసాద్, శేషశాస్త్రి గార్లు నెహ్రూగారి జీవితమును, నాయకత్వమును గురించి ఉపన్యసించి ప్రజలెల్లరు ఆయనను అనుసరించవలెననిరి.

లోకసేవక సంఘంవారి సభ క్వీన్స్ పార్కులో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు నాయకంటి శంకరురెడ్డి (ఎం. ఎల్. సి.) గారి అధ్యక్షతను జరిగెను. ఎ. రామకృష్ణారెడ్డి, మునిసిపల్ చైర్మన్ మహబూబాలీఖాన్, బాబూరావుగార్లు నెహ్రూ దేశమునకు చేసినసేవను, త్యాగములను ప్రస్తుతించిరి.

ఆదోని

నవంబరు 15: నిన్న నిచ్చట జవాహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భపు ఊరేగింపు జుమ్మామసీదు ముందుగా పోవు

సభలు - సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర రజక సేవాసంఘ కార్యవర్గ సమావేశం నవంబరు 21-న నిడదవోలు రజకజన సేవాసంఘము ఆఫీసులో జరుగును.

నవంబరు 16 న కోటప్పకొండలో జరగవలసిన దక్షిణ విశాఖజిల్లా ఈనాం రైతు మహాసభ వాయిదా వేయబడెననీ, తిరిగి ఎప్పుడు జరిగేదీ తర్వాత తెలుపబడునని ఆహ్వానసంఘ కార్యదర్శి వ్రాసిరి

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు కార్యవర్గపు ఎన్నికలు జరుపుటకు శ్రీవాని రెడ్డి వెంకయ్యగారిని జిల్లా కాంగ్రెసు సంఘంతరపున ఎలెక్షన్ ఆఫీసరుగా నియమించడమైనదని ఎన్నికలు నవంబరు 20 న సత్తెనపల్లిలో జరుగునని గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వ్రాసిరి.

మరిశ్రమలమంత్రి హెచ్. సీతారామరెడ్డిగారు నవంబరు 5-న గుంటూరువెళ్ళినప్పుడు, తెనాలితాలూకా కొల్లూరు బండ్లకార్ఖానా సంఘమువారి తరఫున, గుత్తికొండ శేషబ్రహ్మం, క్రొవ సుబ్రహ్మణ్యాచార్యులు, సజ్జా శ్రీకృష్ణమూర్తి, దూళిపాళ్ల తాతయ్య, ఘట్టూరు వెంకటేశ్వర్లు గార్లు వారిని కలుసుకొని యినుము దొరకకపోవుటవలన యీ కార్ఖానాల మీద బ్రతికేవారికి జీవనము జరగకున్నదనీ కనుక వెంటనే బండ్ల పట్టాలకు, తక్కిన వ్యవసాయపనిముట్లకు కావలసిన యినుమును కోటాగా నిర్ణయించి సప్లయిచేసి, వీరికి జీవనోపాధిని కల్పించవలెనని కోరిరి. మంత్రిగారు, సావధానముగ విని, సాధ్యమైనంత త్వరలో తప్పక సహాయము చేయుదునని శలవిచ్చినారు.

పాలకొల్లులోని శ్రీలాలా లజపతిరాయి గ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవం శ్రీ పోలిశెట్టి సుబ్బారావుగారి అధ్యక్షతను నవంబరు 1-న జరిగెను ఈరంకి సూర్యనారాయణగారు గ్రంథాలయం ఎదుట జాతీయ పతాకం ప్రతిష్ఠించిరి. బోళ్ల సుబ్బారావు, ఆత్మం నరసింహమూర్తి, కలగ సుబ్బేశ్వరరావుగార్లు గ్రంథాలయముల ఆవశ్యకతను గూర్చి మాట్లాడిరి. తరువాత సి. హెచ్. వీరభద్రరావు అధ్యక్షుడుగ, కె. నరసింహాచార్యులు ఉపాధ్యక్షుడుగ, కోతేటి అప్పారావు కార్యదర్శిగ నడిమింటి గోపాలకృష్ణమూర్తి, యీరంకి రాయన్న, మోటుగుల వెంకటేశ్వర్లు. డి. వి. సుబ్బరాయశాస్త్రి, టి. సత్యనారాయణ, యస్ వి. మామిళ్లయ్యగార్లు సభ్యులుగా నూతన కార్యవర్గ మెన్నుకొనబడెను.

చుండగా కొందరు రాళ్ళురువ్విరి. దాని మీదట సంఘర్షణ జరిగెను, 4 గురు గాయపడిరి. కొందరు అరెస్టుచేయబడిరి. శాంతిభద్రతలు కాపాడుటకు పోలీసులు తగు చర్యలు తీసికొనుచున్నారు.

పట్టాభిగారి జన్మదినోత్సవం మోటారు సర్వీసు కంపెనీలకు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 13 రాష్ట్రపతిగ ఎన్నికైఆయిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు అఖిల భారత మోటారు యూనియన్ కాంగ్రెసుకుకూడ అధ్యక్షుడని, వారి కృషివలననే నేడు మోటారు కంపెనీలు నిలిచివున్నవని, ఈనెల 24 న పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవమును కంపెనీల వారెల్లరు ఉత్సాహముతో జరుపవలెనని సంఘ కార్యదర్శి యద్దనపూడి రామబ్రహ్మంగారు వ్రాసిరి. ప్రతి మోటారు బస్సు స్టాండులోను పట్టాభిగారి విగ్రహము నెలకొల్పవలెనని, ప్రతి కంపెని కార్యాలయంలోను వారి ఛాయాపటం పెట్టుకోవలెనని వారు సూచించిరి.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, G T. Madras.